ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 సంచిక - 124 సోమవారం 2 ఫిబ్రవరి 2026 పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati







## టాక్స్ స్లాబ్స్ యధాతథం


## ఖర్చులపై

# కత్తెర

- మధ్యతరగతికి పరోక్ష ఊరట..
- రూ 12.75 లక్షల జీతం వరకు టాక్స్ సున్నా..
- క్యాన్సర్ మందులపై పన్ను రద్దు..
- ఆరోగ్య ఖర్చుల భారం తగ్గింపు..
- ఎలక్ట్రానిక్ వస్తువులు చౌకయ్యే అవకాశం..
- చిన్న ఇన్వెస్టర్లకు మేలు..
- ప్రమాద బాధితులకు భారీ ఊరట..

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

మధ్యతరగతికి పరోక్ష ఊరటనిచ్చేలా 2026 కేంద్ర బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్ను స్లాబ్స్‌లో ఎలాంటి మార్పులు చేయకపోయినా, ఖర్చుల భారం తగ్గించే పలు కీలక నిర్ణయాలతో ఈ బడ్జెట్ మధ్యతరగతి వర్గానికి ఉపశమనంగా నిలిచింది.కొత్త పన్ను విధానం ఎంచుకున్న ఉద్యోగులకు ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉంటే పన్ను మినహాయింపు కొనసాగనుంది. దీనికి తోడు ఉద్యోగులకు వర్తించే రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్‌ను కలుపుకుంటే, మొత్తం రూ.12.75 లక్షల వరకు జీతం పొందే వారికి టాక్స్ భారం ఉండదు. ఇది ఉద్యోగ వర్గానికి గణనీయమైన ఊరటగా భావిస్తున్నారు.ఇటీవలి కాలంలో విదేశీ ప్రయాణాలు, పిల్లల విదేశీ చదువు, వైద్య అవసరాల కోసం విదేశాలకు వెళ్లే మధ్యతరగతి కుటుంబాల సంఖ్య పెరిగింది. అయితే ఇప్పటివరకు టీసీఎస్ రూపంలో భారీగా పన్ను చెల్లించాల్సి వచ్చేది. తాజా బడ్జెట్‌లో విదేశీ టూర్ ప్యాకేజీలపై, అలాగే విదేశాల్లో చదువు, వైద్య ఖర్చుల కోసం పంపే నిధులపై టీసీఎస్‌ను 2 శాతానికి తగ్గించారు. దీంతో విదేశీ ఖర్చులపై మధ్యతరగతి కుటుంబాలకు కొంత ఆర్థిక వెసులుబాటు లభించనుంది. ఆరోగ్య రంగంలో తీసుకున్న నిర్ణయాలు మరింత కీలకంగా మారాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో మందుల ఖర్చే కుటుంబాలను ఆర్థికంగా కుదిపేస్తున్న నేపథ్యంలో, క్యాన్సర్ 2లో



## కేంద్ర బడ్జెట్‌లో

# ఏపికి భరోసా

**అమరావతి అభివృద్ధి, మౌలిక వసతులు, వ్యవసాయం, పరిశ్రమలకు కేంద్రం స్పష్టమైన మద్దతు**

- రూ 53.47 లక్షల కోట్ల యూనియన్ బడ్జెట్..
- వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు..
- యువత, ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలపై ప్రత్యే దృష్టి..
- తెలుగు రాష్ట్రాల మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్లు..
- రాజధాని అమరావతి అభివృద్ధికి వెయ్యి కోట్లకు పైగా కేటాయింపు..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

కేంద్ర బడ్జెట్--2026లో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.53.47 లక్షల కోట్లతో యూనియన్ బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెడుతూ, 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశ ఆర్థిక సుస్థిరతకు దోహదపడే విధంగా బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు. యువత ఆశయాలు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి ఈ బడ్జెట్‌లో ప్రధాన ప్రాధాన్యాలుగా నిలిచాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు అమలు చేస్తున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమిచ్చేలా ఛాంపియన్ ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక కార్యాచరణను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ఔషధ రంగంలో భారత్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో వచ్చే ఐదేళ్లకు రూ.10 వేల కోట్లతో బయోఫార్మా శక్తి పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఫార్మా విద్య, పరిశోధనలకు జాతీయ స్థాయిలో మూడు కొత్త విద్యాసంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వెల్లడించారు.మౌలిక సదుపాయాల రంగంలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రకటనలు చేశారు. దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను కేంద్రం ప్రకటించగా, పుణె--హైదరాబాద్, హైదరాబాద్--బెంగళూరు, (మిగతా 2లో)

## బకాయిలకు బదులుగా

# భూమి ఇవ్వండి

**డీఏ, పీఆర్సీ, జీఎల్ఐ బకాయిలతో ఉద్యోగుల్లో అసంతృప్తి**

**గత ప్రభుత్వాల నుంచే కొనసాగుతున్న నిర్లక్ష్యం**

**బడ్జెట్‌లో నిధులు లేకపోతే భూమి కేటాయించాలని ప్రతిపాదన**

**ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు అందజేసిన ఉద్యోగ సంఘం**

**వెంటనే పీఆర్సీ ఇవ్వాలి డిమాండ్**



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

ఏపీలో గత కొన్నేళ్లుగా రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు భారీగా పేరుకుపోయాయి. డీఏ, పీఆర్సీ, జీఎల్ఐతో పాటు ఇతర బకాయిలు కలిపి మొత్తం 35 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు (మిగతా 2లో)

## సిగిరెట్, పాన్‌మసాలా, పొగాకు ధరలకు రెక్కలు

# మద్యం ప్రియులకు షాక్



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

కేంద్ర బడ్జెట్‌లో మరో ప్రధాన నిర్ణయం మద్యం ప్రియులకు షాక్ ఇచ్చింది. ఆల్కహాల్ రేట్లు పెరుగుతున్నాయి, కాబట్టి బ్రాండెడ్ మద్యం, ఇంపోర్ట్ చేసిన లిక్కర్ ధరలు భారీగా పెరుగనున్నాయి. అయితే, ఆల్కహాల్ సెల్లర్స్, స్క్రాప్, మినరల్స్ నుంచి వసూలు చేసే టీసీఎస్‌ను 2 శాతానికి తగ్గించడం ద్వారా టాక్స్ సిస్టమ్ సులభతరం చేయబడింది. ఈ నిర్ణయం సెల్లర్స్‌కు మేలు, మద్యం తాగే వారికి నష్టం తప్పదు.అలాగే, సిగరెట్, పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తుల ధరలు కూడా (మిగతా 2లో)

## గుంటూరులో గూండాగిరీ

# జగన్ ఆగ్రహం



- అంబటి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన జగన్..
- చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు మాయం..
- గవర్నర్, కేంద్ర హెూం శాఖలకు ఫిర్యాదు చేస్తాం..
- పార్లమెంట్ సమావేశాల వేళ ఢిల్లీ నుంచి కేంద్రానికి ఫిర్యాదు..
- తమ నాయకులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్న వైసీపీ
- బెంగుళూరు నుంచి నేరుగా గూంటూరుకు వెళ్లే ఆలోచన...

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

అంబటి రాంబాబు వ్యవహారం గుంటూరులో రాజకీయ ఉద్రిక్తతలకు దారి తీసింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో టీడీపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో అంబటిని టార్గెట్ చేస్తూ గుంటూరులోని ఆయన నివాసం వద్ద అనూహ్య ఘటనలు చోటుచేసుకున్నాయి. కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి యత్నించారన్న ఆరోపణలతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అంబటి ఇంటిపై జరిగిన దాడిని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని ట్యాగ్ చేస్తూ చేసిన ట్వీట్‌లో చంద్రబాబు పాలనపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్ రాజ్‌గా మారిపోయిందని జగన్ మండిపడ్డారు. తన దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులకు దిగుతున్నారని ఆరోపించారు.తిరుమల లడ్డూ ప్రసాదం పేరుతో చంద్రబాబు చేసిన కుట్ర విఫలమవడంతోనే వైయస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు (మిగతా 2లో)

## సత్యసాయి నీటిపథకానికి

# గ్రహణం

**తాజా ప్రభుత్వ ఆదేశాలతో శ్రీ సత్యసాయి నీటి పథకం భవితవ్యంపై అనిశ్చితి**




**యం.వెంకటనాయుడు... ముదిగుబ్బ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో దాహార్తిని తీర్చిన అపర భగీరథుడు శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సంకల్ప ఫలితంగా 1994లో సుమారు ఐదు వందల కోట్లతో సత్యసాయి మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా సుమారు ఏడు వందల యాభై గ్రామాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడానికి ప్రధాన పైప్లైన్, శాఖ పైప్లైన్, నిల్వ ట్యాంకులు, బోర్ వెల్లు, ఇన్ఫిల్ట్రేషన్ వేలు, బూస్టర్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు వ్యయం ఐదు వందల కోట్లు, ప్రధాన పైప్లైన్ల పొడవు 750 కిలోమీటర్లు, శాఖ పైప్లైన్ల పొడవు 1550 కిలోమీటర్లు, ఓవర్‌హెడ్ నిల్వ ట్యాంకులు 268, భూ స్థాయి నిల్వ ట్యాంకులు 125, భూ స్థాయి సమతుల్య ట్యాంకులు 21, బూస్టర్ స్టేషన్లు 40, వేసవి నిల్వ ట్యాంకులు 7, ఇన్ఫిల్ట్రేషన్ వేలు 13, బోర్ వెల్లు 250 ఉన్నాయి.తాజాగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు ప్రకారం సత్యసాయి పథకాన్ని జిల్లా పరిషత్ నిధుల ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖలో విలీనం చేయాలని సూచించబడింది. ఈ నిర్ణయం సత్యసాయి నీటి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సత్యసాయి బాబా సంకల్పాన్ని పరిగణనలోకి తీసుకోకుండా పథకాన్ని విలీనం చేయడం, సత్యసాయి పేరును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. (మిగతా 2లో)

# దార్శనికత లేని బడ్జెట్

- ఆలోచన కోల్పోయిన మోదీ ప్రభుత్వం..
- సవాళ్లకు పరిష్కారం చూపని బడ్జెట్..
- రైతులు, పేదలు, బలహీన వర్గాలకు భరోసా కరువు..
- జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తీవ్రంగా స్పందించారు. తనదైన శైలిలో కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పిస్తూ చురకలు అంటించారు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి పదాలు కేవలం వల్లె వేయడానికే పరిమితమయ్యాయని, ఈ బడ్జెట్ నోటిలెక్కలుగా మారిందని వ్యాఖ్యానించారు.మోదీ ప్రభుత్వం పూర్తిగా ఆలోచనలు కోల్పోయిందని ఖర్గే విమర్శించారు. 2026--27 కేంద్ర బడ్జెట్ దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ సవాళ్లకు ఏ ఒక్క స్పష్టమైన పరిష్కారాన్నీ చూపలేదన్నారు. బడ్జెట్‌లో విధానపరమైన దార్శనికత లేదని, (మిగతా 2లో)

# టీటీడి ఈవోగా ముద్దాడ

- అనీల్‌కుమార్ సింఘాల్ బదిలీ..
- సిట్ సిఫారసులపై ప్రభుత్వం కీలకు చర్యలు..
- కల్తీ నెయ్యి వ్యవహారం దర్యాప్తు..
- టీటీడీ పాలకమండలి నిర్లక్ష్యం గుర్తింపు..
- కొత్త ఈవోగా ముద్దాడ రవిచంద్ర నియామకం..



**తిరుమల (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తిరుమల టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పై బదిలీ వేటు పడింది. స్థానంలో సీనియర్ ఐఏఎస్ ముద్దాడ రవిచంద్రను కొత్త ఈవోగా నియమించింది. ఇటీవల సిట్ నిర్వహించిన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం పైన దర్యాప్తులో అనిల్ కుమార్ సింఘాల్ పైన తీవ్రమైన ఆక్షేపణలు ఉన్నాయని గుర్తించారు. గతంలో ఈవోగా పని చేసిన సమయంలో సకాలంలో సమస్యను గుర్తించకపోవడం, లేదా గమనించినా చర్యలు తీసుకోకపోవడం, టీటీడీ పాలక మండలి ఒత్తిడికి లోనయ్యారని సిట్ సిఫారసు చేసింది.సిట్ నివేదిక ఆధారంగా అనిల్ కుమార్ సింఘాల్, ధర్మారెడ్డి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వెంటనే ఏఈవో వెంకయ్య చౌదరికి బాధ్యతలు అప్పగించాల్సిన అంశం (మిగతా 2లో)

# ట్యాక్స్ స్లాబ్ యధా తథం .....ఖర్చులపై కత్తెర

(మొదటి పేజి (తరువాయి)

చికిత్సలో వాడే 17 రకాల మందులపై పన్నును ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. దీంతో పాటు కొన్ని అరుదైన వ్యాధుల మందులపై కూడా పన్ను రాయితీలు ప్రకటించింది. దీని వల్ల ఆరోగ్య ఖర్చుల భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.నిత్యజీవితంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలపైనా ఈ బడ్జెట్ ప్రభావం చూపనుంది. మొబైల్ ఫోన్లు, టీవీలు, కెమెరాలు, మైక్రోవేవ్ ఓవెన్లు, లెదర్ వస్తువుల తయారీలో ఉపయోగించే విడిభాగాలపై పన్నులను తగ్గించారు. దీనివల్ల రాబోయే రోజుల్లో ఈ వస్తువులు చౌకగా అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే చిన్న ఇన్వెస్టర్లకు మేలు చేసేలా కంపెనీల షేర్ బైబ్యాక్‌పై పన్ను నిబంధనల్లో మార్పులు చేశారు. మరోవైపు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి లేదా మరణించిన వారి కుటుంబాలకు కోర్టుల ద్వారా లభించే నష్టపరిహారంపై వచ్చే వడ్డీపై ఇప్పటివరకు పన్ను చెల్లించాల్సి వచ్చేది. తాజా బడ్జెట్‌లో ఆ వడ్డీపై పన్నును పూర్తిగా రద్దు చేయడంతో ప్రమాద బాధితులకు ఇది పెద్ద ఊరటగా మారింది.అలాగే రోడ్లు, రైల్వేలు, టూరిజం వంటి మౌలిక



రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మొత్తంగా చూస్తే, 2026 కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను స్లాబ్స్ యథాతథంగా ఉంచినప్పటికీ, విదేశీ ఖర్చులు, వైద్యం, ఎలక్ట్రానిక్ వస్తువులు, పెట్టుబడులు వంటి అంశాల్లో భారాన్ని తగ్గిస్తూ మధ్యతరగతికి పరోక్షంగా ఊరటనిచ్చిన బడ్జెట్‌గా ఇది నిలిచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపికి భరోసా

(మొదటి పేజి (తరువాయి)

హైదరాబాద్--చెన్నై కారిడార్లు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లనున్నాయి. దీంతో వాణిజ్యం, పరిశ్రమలు, ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగవుతాయని అంచనా. వీటితో పాటు ముంబయి--పుణె, దిల్లీ--వారణాసి, వారణాసి--సిలిగుడి, చెన్నై--బెంగళూరు మార్గాల్లోనూ కొత్త హైస్పీడ్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం మౌలిక వసతుల అభివృద్ధికి రూ.12.2 లక్షల కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు.ఖనిజ వనరులు ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలో స్వదేశీ ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఏపీ, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో కలిసి ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో ఏపీలో ఖనిజ పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రపంచ స్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్రం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌కు నేరుగా కేటాయింపుల విషయంలోనూ కేంద్రం స్పష్టత ఇచ్చింది. అమరావతి రాజధాని అభివృద్ధికి ఏడీబీ నిధులతో రూ.1,128.91 కోట్లు, అమరావతి సమీకృత పట్టణాభివృద్ధికి జపాన్ నిధులతో రూ.432.09 కోట్లు ప్రతిపాదించారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల బలోపేతానికి ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు కేటాయించారు. పట్టణ తాగునీరు, మురుగు నీటి నిర్వహణకు రూ.800 కోట్లు మంజూరు చేశారు.వ్యవసాయ రంగానికీ కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కింది. ఏపీలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రూ.155.32 కోట్లు కేటాయించగా, రాష్ట్రవ్యాప్తంగా రహదారులు, వంతెనల పునర్నిర్మాణానికి రూ.350 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా పూర్తి మద్దతు అందిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ ఇవ్వడంతో, కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భరోసా లభించినట్టుగా రాజకీయ వర్గాలు, విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# బకాయిలకు బదులుగా భూమి ఇవ్వండి

(మొదటి పేజి (తరువాయి)

ఉద్యోగ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ఈ బకాయిలను చెల్లించాలని ఉద్యోగులు పదే పదే కోరుతున్నా, ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వాల వైపు నుంచి స్పష్టమైన నిర్ణయం లేకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. పండగలు వచ్చి వెళ్లిపోతున్నా ఉద్యోగుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్న ఆవేదన వ్యక్తమవుతోంది.గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల బకాయిల సమస్య పరిష్కారం కాకుండా అలాగే కొనసాగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ పరిస్థితిలో గణనీయమైన మార్పు కనిపించడంలేదని ఉద్యోగులు భావిస్తున్నారు. బకాయిల కోసం ప్రతి సారి ప్రభుత్వాన్ని అడగాల్సి రావడం, ఉద్యమాలకే పరిమితం కావాల్సిన పరిస్థితి రావడంతో ఉద్యోగుల్లో అంతర్మథనం మొదలైనట్లు తెలుస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగులు కీలక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వం చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిల కోసం పదే పదే వేడుకోవడం, ఉద్యమాలు చేయడం కంటే ఒక ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని ప్రతిపాదించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సంచలన ప్రతిపాదనను అందజేసింది. ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలకు బదులుగా విలువైన ప్రభుత్వ భూములను ఉద్యోగులకు కేటాయించాలని వారు కోరారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు ఏపీలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా చర్చనీయాంశంగా మారుతోంది.ఈసారి రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిల కోసం తగిన నిధులు కేటాయించాలని ఉద్యోగ సంఘం ప్రభుత్వాన్ని కోరుతోంది. ఒకవేళ ఆ నిధులు కేటాయించలేని పరిస్థితి ఉంటే, వాటి స్థానంలో భూమిని ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ, కార్యదర్శి రమేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రతిపాదనలు సమర్పించారు.అలాగే ఈ నెలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కూడా ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రాలు ఇవ్వాలని ఉద్యోగ సంఘం నిర్ణయించింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు 35 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించలేని పరిస్థితిలో ఉన్నందున భూమి కేటాయింపే సరైన పరిష్కారమని సంఘం నేతలు అభిప్రాయపడుతున్నారు. దీనితో పాటు వెంటనే పీఆర్సీని కూడా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బంగ్లా, ఇరాన్‌లకు షాక్

## నిధుల కోతతో స్పష్టమైన రాజకీయ సంకేతాలు

## మారిన అంతర్జాతీయ పరిస్థితులకు ప్రతిబింబం

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

ఈసారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్ దేశీయ రాష్ట్రాలకే కాకుండా అంతర్జాతీయ వేదికపై కూడా కీలక రాజకీయ, వ్యూహాత్మక సంకేతాలు పంపింది. కేంద్రంతో సఖ్యతగా లేని విదేశీ దేశాల విషయంలో ఈసారి ఎలాంటి రాజీ లేకుండా నిర్ణయాలు తీసుకుంది. మైనార్టీలపై జరుగుతున్న దాడులను చూసీచూడనట్లుగా వదిలేస్తున్న బంగ్లాదేశ్‌తో పాటు, అమెరికా ఆగ్రహంతో అంతర్జాతీయ ఆంక్షల బాటలో ఉన్న ఇరాన్ కూడా ఈ బడ్జెట్‌లో షాక్‌లు ఎదుర్కొన్నాయి. దీంతో ఈ రెండు దేశాల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి పూర్తిగా తేటతెల్లమైంది.సాధారణంగా ప్రతిసారీ కేంద్ర బడ్జెట్‌లో భారత రాష్ట్రాలతో పాటు దేశంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న విదేశీ దేశాలకు కూడా వ్యూహాత్మకంగా నిధులు కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. ఇది భారత విదేశాంగ విధానంలో భాగంగా కొనసాగుతున్న ప్రక్రియ. అయితే ఈసారి అంతర్జాతీయ పరిస్థితులు మారడంతో కేంద్రం తన దృక్పథాన్ని స్పష్టంగా మార్చింది. దాని ప్రభావమే బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టంగా కనిపించింది. పొరుగుదేశం బంగ్లాదేశ్‌కు ఈసారి కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. 2026--27 కేంద్ర బడ్జెట్‌లో బంగ్లాదేశ్‌కు కేటాయించే నిధుల్లో సగం మేర కోత పెట్టింది. గత ఆర్థిక సంవత్సరంలో 120 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈసారి వాటిని 60 కోట్ల రూపాయలకు తగ్గించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మానవ హక్కుల అంశాలపై భారత్ తన అసహనాన్ని బడ్జెట్ రూపంలోనే వ్యక్తం చేసినట్టుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో భారత్‌తో సుదీర్ఘకాలంగా సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న మిత్రదేశం ఇరాన్‌కూ ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఊహించని షాక్ తగిలింది. గత బడ్జెట్లకు భిన్నంగా, ఈసారి చబహార్ పోర్టు ప్రాజెక్టుకు ఎటువంటి నిధులను కేంద్రం కేటాయించలేదు. అమెరికా ఇరాన్‌పై విధించిన తాజా ఆర్థిక ఆంక్షలకు వ్యూహాత్మక ప్రతిస్పందనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.వాస్తవానికి చబహార్



పోర్టు అభివృద్ధిలో భారతదేశం కీలక భాగస్వామిగా ఉంది. ఈ పోర్టు ద్వారా మధ్య ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యంతో భారత్ ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే గత ఏడాది సెప్టెంబర్‌లో అమెరికా ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పరిస్థితులు పూర్తిగా మారాయి. చబహార్ పోర్టు ప్రాజెక్టుపై చర్యల నుంచి భారత్‌కు ఆరు నెలల మినహాయింపు ఇచ్చినా, ఆ గడువు ఏప్రిల్ 26తో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో ఈ పోర్టుకు నిధులు కేటాయించకుండా కేంద్రం వ్యూహాత్మకంగా వెనకడుగు వేసినట్టుగా తెలుస్తోంది. మొత్తంగా చూస్తే 2026--27 కేంద్ర బడ్జెట్ భారత విదేశాంగ విధానంలో కొత్త కఠినతకు నాంది పలికినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మానవ హక్కులు, అంతర్జాతీయ ఆంక్షలు, వ్యూహాత్మక ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటూ అవసరమైతే స్నేహ దేశాలకైనా ఆర్థిక పరంగా స్పష్టమైన సంకేతాలు పంపుతామన్న సందేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పినట్టుగా భావిస్తున్నారు.

# ఆన్‌లైన్ జూదానికి కొత్త కాపురం బలి

## అరబై రోజుల్లోనే ముగిసిన 9ఏళ్ల ప్రేమకథ

## భర్త హత్య.. ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం



**లక్నో (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో చోటుచేసుకున్న ఓ విషాదకర ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. తొమ్మిదేళ్ల పాటు ప్రేమించుకున్న జితేంద్ర కుమార్ యాదవ్, జ్యోతి కుటుంబ సభ్యుల సమక్షంలో 2025 నవంబర్ 25న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. కొత్త జీవితానికి ఆశలతో మొదలైన ఈ దాంపత్య జీవితం పెళ్లైన కేవలం రెండు నెలలు కూడా పూర్తికాకముందే భయంకరమైన ముగింపుకు దారి తీసింది. పోలీసుల విచారణలో భార్య జ్యోతి తన భర్త జితేంద్రను హత్య చేసినట్లు వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం జితేంద్ర కుమార్ యాదవ్ ఆన్‌లైన్ జూదానికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో భార్య జ్యోతి బ్యాంక్ ఖాతా నుంచి 20 వేల రూపాయలు తీసుకుని జూదంలో పోగొట్టినట్లు విచారణలో వెల్లడైంది. ఈ విషయం బయటపడటంతో దంపతుల మధ్య తరచూ వాగ్వాదాలు జరుగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులు, నమ్మకం దెబ్బతినడం, కుటుంబ ఒత్తిళ్లు కలిసి పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘర్షణలే చివరకు దారుణానికి దారి తీశాయని అధికారులు పేర్కొన్నారు.జనవరి 26న జ్యోతి తన తల్లిదండ్రులు, సోదరుడిని ఇంటికి పిలిచింది. అప్పటికే భార్యాభర్తల మధ్య వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. కుటుంబ సభ్యుల జోక్యం మధ్యే పరిస్థితి అదుపు తప్పి జితేంద్రపై దాడి జరిగి అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటన జరిగిన సమయంలో జ్యోతి తల్లిదండ్రులు కూడా అక్కడే ఉండగా, వారు కూడా దాడిలో భాగస్వాములైనట్లు పోలీసులు తెలిపారు.హత్య అనంతరం నిందితులు ఈ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో బయటపడింది. మృతదేహాన్ని ఇంట్లో వేలాడదీసి "అల్లుడు ఉరివేసుకున్నాడు" అంటూ ఇరుగుపొరుగు వారిని పిలిచినట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే ఇజ్జత్‌నగర్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు తరలించారు. పోస్ట్‌మార్టమ్ నివేదికలో ఇది ఆత్మహత్య కాదని, హత్యేనని స్పష్టమైంది.పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ ఆధారంగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. పక్కా ఆధారాలపై భార్య జ్యోతి, ఆమె తండ్రి కాళీచరణ్, తల్లి చమేలిలను పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఈ ముగ్గురూ తమ పాత్రను అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న జ్యోతి సోదరుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పోలీసులు వెల్లడించారు.ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తొమ్మిదేళ్ల ప్రేమ, కొత్తగా ప్రారంభమైన దాంపత్య జీవితం ఇలా దారుణంగా ముగియడంతో గ్రామస్థులు షాక్‌కు గురయ్యారు. ఆన్‌లైన్ జూదం ఒక కుటుంబాన్ని ఎలా నాశనం చేస్తుందో ఈ ఘటన స్పష్టంగా చూపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆన్‌లైన్ జూదానికి అలవాటు కావడం కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న మొత్తాలతో మొదలై చివరకు తీవ్రమైన ఆర్థిక, మానసిక సమస్యలకు దారి తీస్తుందని తెలిపారు.

# రైతన్నలకు నిరాశ మిగిల్చిన బడ్జెట్

## పెట్టుబడి సాయం పెరుగుతుందని ఆశించిన రైతన్నలకు నిరాశ

## రైతన్నలకు తక్షణ ఊరట కలిగించే నిర్ణయాలు కనిపించని వైనం



**మా బాబ్‌జాన్, సీనియర్ జర్నలిస్ట్..........**

దేశ ఆర్థిక పద్దును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. రైతుల సాగు ఖర్చులు తగ్గుతాయని, పెట్టుబడి సాయం పెరుగుతుందనే ఆశతో ఎదురు చూసిన రైతులకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశనే మిగిల్చింది. లాభదాయకమైన పంటల వైపు రైతులను మళ్లిస్తామంటూ ప్రభుత్వం ప్రకటనలు చేసినప్పటికీ, భూమిపై రైతుకు తక్షణంగా ఉపయోగపడే నగదు సాయంపై మాత్రం మొండిచేయే చూపిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తీర ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో తోట పంటల సాగును ప్రోత్సహిస్తామంటూ కొబ్బరి, శ్రీగంధం, కోకో, జీడిపప్పు, బాదం, అక్రోట్, ఖుమానీ వంటి పంటలపై ప్రత్యేక నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇవన్నీ దీర్ఘకాలిక ప్రణాళికలే తప్ప, నిత్యం పెరుగుతున్న విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చులతో సతమతమవుతున్న రైతుకు తక్షణ ఊరట కలిగించే నిర్ణయాలు బడ్జెట్లో కనిపించలేదని చెప్పుకోవచ్చు. ఈ పథకాల వల్ల ఒక కోటి మంది రైతులతో పాటు, మొత్తం మూడు కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాటి అమలు ఎప్పుడు, ఎలా జరుగుతుందన్న స్పష్టత లేకపోవడం రైతుల్లో అనుమానాలను పెంచుతోంది. మరోవైపు పశుపోషణ, డెయిరీ, కోళ్ల పరిశ్రమలు, మత్స్య రంగాలకు ప్రోత్సాహం ఇస్తామంటూ పథకాలు ప్రకటించినా, రుణాలు తీసుకునే రైతులపై వడ్డీ భారం తగ్గించే స్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి ఏడాది బడ్జెట్ అనగానే రైతులందరి ప్రధాన ఆశ పీఎం కిసాన్ పెట్టుబడి సాయం పెరుగుతుందనే. కానీ ఈసారి కూడా ప్రభుత్వం అదే పాత విధానాన్నే కొనసాగించింది. ఏడాదికి రూ.6,000గా ఉన్న సాయాన్ని కనీసం రూ.8,000 లేదా రూ.10,000కు పెంచాలని రైతు సంఘాలు గట్టిగా డిమాండ్ చేసినా, ప్రభుత్వం ఆ విజ్ఞప్తులను పూర్తిగా విస్మరించింది. సుమారు 11.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే ఈ పథకానికి రూ.63,500 కోట్లు కేటాయించినప్పటికీ, ఇది కొత్తగా రైతుకు ఇచ్చిన ప్రయోజనం కాదనే చెప్పాలి. పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితులు పెంచుతారని, పంటల బీమా ప్రీమియంలో రాయితీలు ఇస్తారని రైతులు ఆశించినా, బడ్జెట్ ప్రసంగంలో వాటిపై స్పష్టమైన ప్రకటన లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసింది. పాత నిబంధనల ప్రకారమే రుణాలు, బీమా క్లెయిమ్‌లు కొనసాగుతాయని స్పష్టమవడంతో విత్తనాలు, ఎరువుల ధరల పెరుగుదల భారం మరోసారి రైతుల భుజాలపైనే పడనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# దిశానిర్దేశం లేని బడ్జెట్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

నిర్మలమ్మ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై రాజకీయ దుమారం రేగింది. అధికార పక్షం ఈ బడ్జెట్‌ను 'వికసిత భారత్' దిశగా కీలక అడుగుగా అభివర్ణిస్తుంటే, విపక్షాలు మాత్రం దిశానిర్దేశం లేని పద్దుగా విమర్శిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ బడ్జెట్‌లో బెంగాల్‌కు ఒక్క రూపాయి లాభం కూడా లేదని మండిపడ్డారు. ఎకనామిక్ కారిడార్‌ను చెత్తగా అభివర్ణించిన ఆమె, కేంద్రం బెంగాల్ పట్ల వివక్ష చూపిందని ఆరోపించారు.కాంగ్రెస్ నేతలు కూడా బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సుఖ్‌దేవ్ భగత్ దీన్ని 'తవ్విన కొండ... పట్టిన ఎలుక'గా ఎద్దేవా చేయగా, కీలక పథకాలు, రక్షణ రంగంపై స్పష్టత లేదని జైరామ్ రమేష్ అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ బడ్జెట్ కొందరు పారిశ్రామికవేత్తలకే లాభం



చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు.విపక్షాల ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తిప్పికొట్టారు. ప్రధాని మోదీ దార్శనికతతో రూపొందిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. బడ్జెట్ 2026 రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది.ఇంకా అల్ట్రా షార్ట్ (2--3 పేరాలు) లేదా బులెట్ వెర్షన్ కావాలంటే చెప్పండి.

# గుంటూరులో గూండాగిరి

(మొదటి పేజి (తరువాయి)

చేయిస్తున్నారని జగన్ విమర్శించారు. రాంబాబుపై టీడీపీ గూండాలు కర్రలు, రాడ్లతో దాడికి యత్నించినప్పటికీ ఆయనకు తగిన భద్రత కల్పించడంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటనను గవర్నర్, కేంద్ర హోం శాఖ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు.పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఢిల్లీలో ఉన్న వైయస్ఆర్‌సీపీ ఎంపీలు ఈ ఘటనపై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని జగన్ నిర్దేశించారు. ఇదే సమయంలో ప్రస్తుతం బెంగళూరులో ఉన్న జగన్, ఏపీకి రాగానే నేరుగా గుంటూరు వెళ్లాలని నిర్ణయించారు. అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. రాంబాబుపై ఇప్పటికే మూడు కేసులు నమోదు కావడంతో రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లి పరామర్శించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇదే సమయంలో ఈ రోజు వైయస్ఆర్‌సీపీ ముఖ్యనేతలు అంబటి కుటుంబాన్ని పరామర్శించనున్నారు. పార్టీ స్టేట్ కో--ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, విడదల రజని, మాజీ ఎంపీలు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, నందిగం సురేష్‌తో పాటు పలువురు నేతలు అంబటి నివాసానికి వెళ్లనున్నారు. గుంటూరు జిల్లా నేతలు సోమవారం అందుబాటులో ఉండాలని జగన్ ఆదేశించారు. అంబటి ఇంటిపై జరిగిన దాడి విషయంలో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలన్నదానిపై పార్టీ స్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# సత్యసాయి నీటి పథకానికి గ్రహణం

(మొదటి పేజి (తరువాయి)

బాబా సంకల్పం ప్రకారం సురక్షిత తాగునీరు అందించే ప్రాజెక్టు కొనసాగించాలని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు కోరుతున్నారు.గ్రామీణ నీటి సరఫరా శాఖ నిర్వహణలో ఉన్న పథకాల పనితీరు సత్యసాయి పథకాల పనితీరు మధ్య స్పష్టమైన తేడా ఉంది. సత్యసాయి పథకాలు సమర్థవంతంగా, ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల దాహార్తి తీర్చే విధంగా పనిచేస్తున్నాయి. ప్రస్తుతం పనిచేస్తున్న చిన్నపాటి ఉద్యోగుల పొట్ట కొట్టకుండా ప్రజా ప్రతినిధులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, ప్రభుత్వ ఆదేశాలను ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి చేయాలని వారు కోరుతున్నారు. సత్యసాయి పథకం మనుగడ కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో ప్రయత్నిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.రాయలసీమ ప్రజల తాగునీరు భద్రతను నిర్ధారించే సత్యసాయి పథకం పై ప్రభుత్వ నిర్ణయాలు పునరాలోచనకు అవకాశం కల్పించాలి. పథకం పేరుతో ఆటలు ఆడితే భవిష్యత్ తాగునీరు సరఫరా, ప్రజల విశ్వాసం అన్నీ ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదు..

# మద్యం ప్రియులకు షాక్

(మొదటి పేజి (తరువాయి)

పెరుగుతాయి అని ఆర్థిక విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.విదేశీ టూర్ ప్యాకేజీలు, చదువులు, వైద్య రంగాలపై టీసీఎస్ 5% నుంచి 2%కి తగ్గించబడింది, ఇది పర్యాటకులు, విద్యార్థులు, మరియు వైద్య-ఒవవన-వతీం కు లాభదాయకం. ప్రధాని నరేంద్ర మోదీ ఈ బడ్జెట్‌ను 2047లో వికసిత్ భారత్ సాధించడానికి కీలకమైనదిగా సారాంశంగా ప్రస్తావించారు. అయితే, విపక్షాలు బడ్జెట్‌పై విమర్శలను కొనసాగిస్తున్నాయి.

# టిటిడి ఈవోగా ముద్దాడ

(మొదటి పేజి (తరువాయి)

కూడా జారీ చేయబడింది.ముద్దాడ రవిచంద్ర, ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార సమయంలో ఆయనకు కీలక గుర్తింపు లభించి, ఇప్పుడు టీటీడీ ఈవోగా అవకాశం కల్పించబడింది.తర్వాతి కొన్ని వారాల్లో రవిచంద్ర ఈవోగా బాధ్యతలు స్వీకరించనుండగా, సీఎంఓలో కొన్ని కీలక మార్పులు కూడా ఎదుర్కోవచ్చని సూచనలు ఉన్నాయి.

# దార్శనికతలేని బడ్జెట్

(మొదటి పేజి (తరువాయి)

రాజకీయ సంకల్పం పూర్తిగా కనుమరుగైందని తెలిపారు. కనీసం విధాన లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయలేదని, చెప్పుకోవడానికి సరైన నినాదం కూడా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.'మిషన్ మోడ్' ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్'గా మారిపోయిందని, రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ ఏ 'రిఫార్మ్' జంక్షన్ వద్ద కూడా ఆగకుండా వెళ్లిపోతున్నట్లుగా ఉందని ఖర్గే సెటైర్లు వేశారు. విధానపరమైన దార్శనికత గానీ, రాజకీయ సంకల్పం గానీ ప్రభుత్వంలో కనిపించట్లేదని ఆయన అన్నారు.దేశానికి వెన్నెముకగా భావించే రైతులకు ఈ బడ్జెట్‌లో ఎటువంటి ఆర్థిక మద్దతు, ఆదాయ భద్రతా ప్రణాళికలు లేవని ఖర్గే తెలిపారు. ఇతర అర్హత గల వర్గాల పరిస్థితి కూడా అదే విధంగా ఉందని, వారి చూపులు ఇప్పటికీ ఎదురుచూపులేనని వ్యాఖ్యానించారు. దేశంలో ఆర్థిక అసమానతలు బ్రిటిష్ రాజ్ కాలాన్ని కూడా మించిపోయాయని, అయినా ఈ బడ్జెట్‌లో వాటిపై ఒక్క మాట కూడా లేదని విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ వర్గాలకు బడ్జెట్‌లో ఎటువంటి మద్దతు గానీ, భరోసా గానీ కనిపించలేదని ఖర్గే ఆరోపించారు. ఆర్థిక సంఘం సిఫార్సులపై అధ్యయనం అవసరమే అయినప్పటికీ, తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు అవి ఉపశమనం కలిగించేలా లేవని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల దేశ సమాఖ్య వ్యవస్థ బలహీనపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్ విలాసాలకు భారం

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**

## క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు చౌక

## విదేశీ విద్య, ప్రయాణాలపై పన్ను తగ్గింపు

## మద్యం, పొగాకు, బొగ్గుపై భారమైన పన్నులు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో దేశ ఆర్థిక పద్దును ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు ఊరట కలిగించే నిర్ణయాలతో పాటు కొన్ని రంగాల్లో భారాన్ని మోపారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడంతో వైద్య ఖర్చులు తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, టీవీ పరికరాలు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకి ఉపయోగించే విడిభాగాలపై సుంకాలు తగ్గడంతో వాటి ధరలు దిగిరానున్నాయి. విదేశీ టూర్ ప్యాకేజీలపై టీసీఎస్‌ను 2 శాతానికి తగ్గించడంతో పాటు విదేశీ విద్య ఖర్చులపై పన్ను భారం తగ్గించారు. లెదర్ వస్తువులు, పాదరక్షలు, సోలార్ పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కూడా చౌకగా మారనున్నాయి. అదే సమయంలో మద్యం, పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడంతో వాటి ధరలు పెరగనున్నాయి. బొగ్గుపై పన్నుల పెంపు వల్ల విద్యుత్ ఖర్చులపై పరోక్ష ప్రభావం పడే అవకాశం ఉంది. మొత్తంగా ఈ బడ్జెట్ అవసరాలకు ఊరట, విలాసాలకు నియంత్రణగా నిలిచింది.



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సీఐ శివ గంగాధర రెడ్డి

## అశ్వర్థం తిరునాళ్లలో మజ్జిగ ప్యాకెట్ల కేంద్రం ప్రారంభం

*సీఐ శివ గంగాధర రెడ్డి..*

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద పప్పూరు అశ్వర్థం తిరునాళ్లలో రెండవ ఆదివారం సందర్భంగా ఏర్పాటు చేయబడిన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కేంద్రాన్ని తాడిపత్రి రూరల్ సీఐ శివ గంగాధర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శివ గంగాధర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ నిరంతరం కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, సమాజ హితమే లక్ష్యంగా సేవా సంస్థ చేస్తున్న ఈ సేవలకు ప్రోత్సాహం అందించడంతో తనకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ నార బోయిన శంకర్ మాట్లాడుతూ ఈ శుభసందర్భంలో సేవా సంస్థ కోసం విలువైన సమయాన్ని కేటాయించి, ప్రోత్సాహకరమైన మాటలతో మమ్మల్ని ఆదరించిన తాడిపత్రి రూరల్ సీఐ శివ గంగాధర రెడ్డికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ సలహాదారులు శ్రీరంగయ్య, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కరుణాకర్ పాల్గొన్నారు.



ఆవులెన్న రోడ్డు పనులు ప్రారంభించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

## ఆవులెన్న - ఆవులెన్న గేటు రోడ్డు పనులు ప్రారంభం

*80 లక్షల నిధులు మంజూరు.. సర్పంచ్ రామ్మోహన్ చౌదరి...*

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ఎన్నో ఏళ్లుగా ఆవులెన్న గ్రామస్తులకు గ్రామం నుంచి ఆవులెన్న గేట్ వరకు అధ్వాన్నంగా ఉన్న రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి గత వైసిపి ప్రభుత్వంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా పట్టించుకోలేదు. అధ్వానంగా ఉన్న రోడ్డులోనే గ్రామస్తులు రాకపోకలు సాగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసుల దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే వారు రోడ్డు నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి, గ్రామస్తులతో కలసి ప్రత్యేక పూజలతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా అద్వాన్నం రోడ్డులో ప్రయాణం సాగించిన గ్రామస్తులు రోడ్డుపనులు ప్రారంభం కావడంతో కూటమి ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డు నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిన మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులకు సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరితోపాటు గ్రామస్తులు ఎర్రిస్వామి, వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, మనోహర్ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు..



రోడ్డు పనులకు పూజలు చేస్తున్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి

# వైద్యుల నిర్లక్ష్యం వల్లే వీరభద్రయ్య మృతి

### కాంచని హాస్పిటల్ ఎదుట బాధితుల ధర్నా

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
వైద్యుల నిర్లక్ష్యం వల్లే వీరభద్రయ్య మృతి చెందాడని ఆరోపిస్తూ స్థానిక సీబీ రోడ్ లోని కాంచని హాస్పిటల్ ఎదుట ప్రధాన రహదారిపై ఆదివారం బాధితులు ధర్నా చేపట్టారు. తాడిపత్రి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వీరభద్రయ్య(50) కాంచని హాస్పిటల్ నందు వైద్య చికిత్సకై చేరగా, వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తూ కాంచని హాస్పిటల్ ఎదుట రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. కాంచని హాస్పిటల్ వైద్యులు ఏమాత్రం స్పందించక పోవడంతో దాదాపు గంటకుపైగా నిరసన కొనసాగింది. అనంతపురం–తాడిపత్రి ప్రధాన రహదారి కావడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పట్టణ సీఐ ఆరోహణరావు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు మృతి చెందిన వీరభద్రయ్య బంధువులు ధర్నా విరమించదంతో, వివాదం సద్దుమణిగింది. అయ్యవారిపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడానికి మృతదేహాన్ని తీసుకొని బంధువులు బయలుదేరారు.



రోడ్డుపై బైఠాయించిన బాధితులకు హామీ ఇస్తున్న సీఐ ఆరోహణ రావు



కాంచని హాస్పిటల్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

# ఎమ్మార్పీఎస్ఎస్ నేత రమేష్ హత్యకు ఖండన

### మంద కృష్ణయ్య మాదిగ..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ తుగ్గలి మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్–ఎస్ నాయకులు బొంది మడుగుల రమేష్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా కృష్ణయ్య మాదిగ పేర్కొన్నారు. బందిమడుగుల రమేష్ భౌతికకాయానికి ఆదివారం మందా కృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా కృష్ణయ్య మాదిగ మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామంలో రమేష్ ఎమ్మార్పీఎస్ కమిటీలో చురుకైన నాయకుడని తెలిపారు. గ్రామంలో వాల్మీకి సామాజిక వర్గం వారికి ముస్లిం సామాజిక వర్గం వారికి సమస్యలు రావడంతో, బోయ సామాజిక వర్గం రమేష్ వద్దకు రావడంతో రమేష్ వారిని పిలుచుకొని పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. వారికి అన్యాయం జరిగిందని న్యాయం చేయండని పోలీసుల దృష్టికి తీసుకుపోవడం వారు విచారణచేసి నిజమే, బోయ సామాజిక వర్గం అమ్మాయికి అన్యాయం జరిగిందని పోలీసులు ముస్లిం సామాజిక వర్గం అబ్బాయిలపై చర్యలు తీసుకోవడంతో, వారు రమేష్ పై కక్ష పెంచుకున్నారని తెలిపారు.
కర్నూలు జిల్లాలో కీలక నేతగా రమేష్ మారడం, చాలా కేసులు విషయాల్లో రాజీపడకపోవడంతో రాజకీయ కుట్రలతో మొన్న సాయంత్రం వాకింగ్ కు వెళ్తుండగా ట్రాక్టర్ తో ఢీ కొట్టి, ఇనుపరాడ్లతో, రాళ్లతో కొట్టి రమేష్ ను దారుణంగా హత్య చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి హత్యలు, దాడులు, తప్పుడు కేసులు బనాయించడానికి ముఖ్య కారణం మనలో సమిష్టి నాయకత్వం లేకపోవడం, ఐకమత్యం లేకపోవడం, ఆర్థిక స్తోమత లేకపోవడం, నాయకత్వంలో అసూయ ద్వేషాలు ఎక్కువ అవ్వడంతో మన శత్రువులకు అవకాశాలుగా మారుతున్నాయని తెలిపారు. మనలో స్థిరత్వ నాయకత్వం లేకపోవడం నీకు నువ్వే నాకు నేనే, ఎవరికి వారే అన్నట్లుగా తయారవడం కారణమన్నారు.
నాయకత్వంలో లోపంతోనే ఇలాంటి సంఘటనలు జరిగిన నాలుగు రోజులకే జరిగిన సంఘటన మరిచిపోయి ఎవరి పనిలో వారు నిమగ్నం అవ్వడం నష్టపోయిన కుటుంబాలకు చాలా ఇబ్బందులు ఎదురు ఆవుతున్నాయన్నారు. మన వారికి జరిగింది, మనకెందుకులే అనుకోవడం మానవత్వాన్ని మరిచిపోయి ప్రవర్తించడం వీటన్నిటికీ కారణమన్నారు.



రమేష్ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న మందా కృష్ణయ్య మాదిగ

## డీఎస్పీగా ఎంపికైన దివ్యశ్రీకి ఘన సత్కారం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ఏపీపీఎస్సీ గ్రూప్–1 ఫలితాల్లో డీఎస్పీ పోస్ట్ సాధించిన దివ్యశ్రీని ఆదివారం అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. దివ్యశ్రీ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర ముఖ్య నాయకులు గిరి శ్రీనివాస్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చిగిచెర్ల నాగరాజు, జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగిచెర్ల మల్లికార్జున, రాష్ట్ర మీడియా సెక్రెటరీ కె.పి.కుమార్, జిల్లా నాయకులు, బసవరాజు, ఉషారాణి, సూరిబాబు పాల్గొన్నారు.



## సంత్ గురు రవిదాస్ 649వ జయంతి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
జిల్లా బహుజన సమాజ్ పార్టీ నాయకుడు, అడ్వకేట్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 649వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురు రవిదాస్ ఫొటోకు పూలమాలలు, ప్రత్యేక పూజ చేశారు. గురు గ్రంథ సాహిబ్‌లోని శబ్దాలు, భజనలు, కీర్తనలు ఆలపించారు. ముఖ్య అతిథులుగా ఎస్కె యూనివర్సిటీ రిజిస్ట్రార్ నాగభూషణం, ఆర్ట్స్ కళాశాల హిందీ పండిత్ లెక్చరర్ శశాంక్ మౌళి, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు, కాంగ్రెస్ నాయకులు మసాలా రవి కిషోర్, రిటైర్డ్ లెక్చరర్ నారాయణ స్వామి, బాంసెఫ్ నాయకులు ఆదినారాయణ, నరసింహమూర్తి, అనంతపురం రూరల్ జెట్పీటీసి చంద్ర, మరొక జెట్పీటీసి నాగరాజు, దుర్గం సర్పంచి రామాంజినేయులు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ యల్లన్న పాల్గొన్నారు.
ఆర్ట్స్ కాలేజి హిందీ లెక్చరర్ శశాంక్ మౌళి ప్రేరణాత్మక ఉపన్యాసాలు చేసారు. గురు రవి దాస్ 13వ శతాబ్దం లోనే సమానత్వం, సామాజిక న్యాయం, కుల వివక్ష నిర్మూలన కోసం తన కీర్తనలు, మాటలతో సమాజంలో మార్పు కోసం పాటుపడిన అసలైన, నిజమైన సంఘసంస్కర్తగా కొనియాడారు. గురు రవిదాస్ జీ మనకు గొప్ప సత్యాన్ని బోధించారు అన్నారు. సంత్ గురు రవిదాస్ కుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మనస్సు శుద్ధిగా ఉంటే దైవం ఎక్కడైనా ఉంటుందని చెప్పారు. ఆయన బేగంపురా కల -- సమానత్వం, ఐక్యతతో కూడిన సమాజం ఇప్పటికీ ప్రేరణనిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి తిప్పన్న, శశికళ, అనిల్ ,తిరుమలయ్య , మల్లికార్జున, శింగనమల బిఎస్పీ అనిల్ , నాగమ్మ , శంకర్ , మందల రమేష్ , రాజా రమేష్ , బికెఎస్ ఆనంద్, గవ్వల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్

*రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె.వెంకటరమణ..*

**డి హీరేహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
కొడుకు పెడుతున్న వేధింపులు భరించలేక కన్న తండ్రి తోపాటు చిన్న తండ్రి కలిసి కుమారుడిని కడతేర్చిన ఘటన డి హీరేహాల్ మండలం చెర్లోపల్లి గ్రామంలో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో మృతుడు కన్న తండ్రి కరూరు దొడ్డప్ప, చిన్న తండ్రి దేగరాజును ఆదివారం నాడు అరెస్టు చేసినట్లు రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె.వెంకటరమణ తెలిపారు.. ఈ హత్య కేసు సంబంధించిన విషయంపై ఆదివారం రాయదుర్గం పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఇన్స్పెక్టర్ కే వెంకటరమణ డి హిరేహాల్ ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన కరూర్ దొడ్డప్ప శకుంతలమ్మ దంపతులకు కొడుకు కుపేంద్ర రెడ్డి ఒక కూతురు ఉన్నారని రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. పొలం గట్టు విషయంలో తన సమీప బంధువైన కరూర్ బసవరాజు తో మృతుడు కుపేంద్ర రెడ్డి గొడవపడి బసవరాజును దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. జరిగిన హత్య కేసులో ముద్దాయి కుపేంద్ర రెడ్డికి జైలు శిక్ష పడినట్లు రూరల్ సీఐ తెలిపారు. శిక్ష అనుభవించి 8 నెలల క్రితం కుపేందర్ రెడ్డి ఇంటికి తిరిగి వచ్చినట్లు రూరల్ సీఐ తెలిపారు. కొడుకు జైలు నుండి విడుదల కోసం తెలిసిన వారితో కరూర్ దొడ్డప్ప అప్పులు చేసినట్లు జైలు నుండి విడుదలై వచ్చిన నుండి వచ్చిన కొడుకుతో పలుమార్లు చెప్పుకొచ్చారని ఆయన తెలిపారు. కానీ జైలు జీవితం గడిపిన కొడుకు ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని తల్లిదండ్రులు ఆవేదన పడుతున్నట్లు ఆయన తెలిపారు. కొడుకు కుఉపేందర్ రెడ్డి తాగుడుకు బానిసై డబ్బు కోసం తల్లిదండ్రులతో గొడవలకు దిగుతుండేవాడని రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. అలాగే చిన్న తండ్రి దేగరాజుతో కూడా అనేక సార్లు గొడవ పడినట్లు విచారణలో తెలియనట్లు ఆయన తెలిపారు. గత నెల 29న మృతుడు కుపేందర్ రెడ్డి తండ్రి కరూర్ దొడ్డప్పతోపాటు చిన్న నాన్న దేగరాజుతో రెండు సార్లు గొడవకు దిగినట్లు విచారణలో వెల్లడైందని ఆయన తెలిపారు. కన్న కొడుకు టార్చర్ భరించలేక విధి లేని పరిస్థితుల్లో ఇంటి ఆరుబయట మత్తులో పడుకొన్న కుఉపేంద్ర రెడ్డి తల పై తండ్రి దొడ్డప్ప చిన్న తండ్రి దేగరాజు కలిసి రాడ్లతో కొట్టి హత్య చేశారని పోలీసులు తెలిపారు. మృతుడు కుపేందర్ రెడ్డి తల్లి శకుంతలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 30 న కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు రాయదుర్గము రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. పరారీలో ఉన్న ముద్దాయిలు కరూర్ దొడ్డప్ప దేగరాజును ఈరోజు మంగళవారం సోమలాపురం బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరమణ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



తొండపాడు రంగనాథ స్వామి రథోత్సవంలో పాల్గొన్న గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు

# వేడుకగా శ్రీ బొలికొండ రంగనాథ స్వామి రథోత్సవం

### కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే గుమ్మలూరు జిల్లా తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మరియు కుటుంబ సభ్యులు స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి పల్లకిని రథం వరకు మోసి కొబ్బరికాయ కొట్టి శ్రీ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి రదోస్తవాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డబ్బులు మేళ తాళాలు గోవింద నామస్మరణంతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. రంగనాథ స్వామి రతాన్ని లాగటం ద్వారా పుణ్యం సిద్ధిస్తుందని పాపాలను జరుగుతుందని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. దీంతో గుమ్మనూరు జయరాంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు రతన్లాగే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు గుత్తి పామిడి మండలాల ఇంచార్జి గుమ్మనూరు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తొలపాడు ఈవో శోభతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు నియోజకవర్గం ప్రజలు మరియు గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



.తొండపాడు రంగనాథ స్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

# అశ్వర్థంలో భక్తజన సందోహం

**పెద్దపప్పూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
మాఘమాసం రెండవ ఆదివారం సందర్భంగా అశ్వత్థ నారాయణ స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కుబడి లో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన నేత కార్మికుడు ఎల్లపు దేవేంద్రప్ప అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షించారు. క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో సుబ్రహ్మణ్యం . చైర్మన్ శివశంకర్ రెడ్డి సౌకర్యాలు కల్పించారు.



పెన్నానదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో శ్రీ చక్ర భీమ లింగేశ్వరుడు
ప్రత్యేక అలంకరణలో అస్వెక్ట్ నారాయణస్వామి



దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు. అన్నదానం చేస్తున్న ఎల్లపు దేవేంద్రప్ప



డ్రోన్‌తో పర్యవేక్షిస్తున్న పోలీసులు

# డ్రోన్‌లతో పోలీసుల పర్యవేక్షణ

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మడకశిర టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం స్థానిక ఎస్ఐ గౌతమి ఆధ్వర్యంలో అదివారం మండల సరిహద్దు గ్రామంలోని జి. ఎన్. పాళ్యం వద్ద డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. మట్కా, జూదం, గొర్రెలు, మేకల దొంగతనాలు, బహిరంగ మద్యపానం వంటి సామాజిక దుష్ట కార్యకలాపాలను నిర్మూలించడం కోసం డ్రోన్ ద్వారా నిఘా పెట్టామన్నారు. ఇటువంటి దుష్ట కార్యకలాపాలను నివారించడానికి అదేవిదంగా ప్రజలకు మంచి పోలీసింగ్ అందించడానికి ప్రజలకు శాంతిభద్రతలను శాంతిని కాపాడటానికి డ్రోన్ నిఘా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రధానంగా గ్రామాల్లో అశాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రజలు కూడా పోలీస్‌లతో సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ గౌతమి సిబ్బంది ఉన్నారు.



*3 కిలోమీటర్లు వరకు డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించిన ప్రదేశం*

# సీనియర్ నటుడు రఘునాథ రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
సీనియర్ నటుడు రఘునాథరెడ్డి కన్నుమూశారు. నెల రోజుల క్రితమే కుమారుడు గుండెపోటుతో మరణించడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. అదే బాధతో శనివారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. రఘునాథరెడ్డి సుమారు 350 చిత్రాల్లో నటించారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల స్ఫూర్తిగా విద్యాభివృద్ధికి కృషి

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం.. ఎంఈఓ సురేష్ బాబు..

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖలో విశిష్ట సేవలు అందించిన నల్లమాడ మండలానికి చెందిన విద్యాశాఖ అధికారి, పలువురు ఉపాధ్యాయులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కించుకోవడం మండలానికి గర్వకారణంగా నిలిచింది. జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా నల్లమాడ వేమ నారాయణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా సుగుణమ్మ, రాష్ట్ర స్థాయి ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా మహమ్మద్ ఈదుల్ల, ఉత్తమ మెసెంజర్‌గా నాగరాజు అవార్డులు అందుకున్నారు. వీరికి జిల్లా అధికారులు అధికారికంగా అవార్డులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఆదివారం నల్లమాడ మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆర్డిటి కార్యాలయంలో అవార్డు గ్రహీతలకు ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లమాడ విద్యాధికారి సురేష్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన సురేష్ బాబు, అవార్డులు పొందిన వారి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా విద్యాభివృద్ధినే లక్ష్యంగా పనిచేసినందుకే ఈ గౌరవాలు దక్కాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందే స్థాయిలో శ్రమించాలన్నారు. అవార్డు గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రతి ఒక్కరూ సమర్థంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖలో నాణ్యత, క్రమశిక్షణ, అంకితభావం పెంపొందితేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



నల్లమాడ విద్యాశాఖ అధికారి వేమనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, ఆనంద్, నాగేంద్రనాథ్, మనోహర్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహులు, ప్రకాష్, నాగభూషణ, శశికుమార్ రెడ్డి, శివకేశవరెడ్డి, మహబూబ్ బాషా, ఓబుళపతి, పోలయ్య, ఎన్ ఈ రామాంజనేయులు, చాంప్లా నాయక్, రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంషీర్, దొన్నికోట ప్రధానోపాధ్యాయురాలు గీత, ఎమ్మార్సీ సిబ్బంది రఫీక్, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ మైలార లింగేశ్వర స్వామి కి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు. గురువయ్యల ధోని సేవ దృశ్యం

# వైభవంగా మైలార లింగేశ్వర స్వామి ధోనిసేవ

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో వెలసిన శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నందు మాఘ శుద్ధపౌర్ణమి సందర్భంగా ఏడు కోటి మైలార లింగేశ్వర స్వామి ధోని సేవ కార్యక్రమాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా గోరవయ్యలచే మైలార లింగేశ్వర స్వామి కి ప్రీతిపాత్రమైన ధోని పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మైలారలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా పూలతోఅలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, కులబంధువులు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# చంద్రబాబుపై అంబటి అనుచిత వ్యాఖ్యలు దారుణం

*రాష్ట్ర కుంటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ..*



**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు దారుణమని రాష్ట్ర కుంటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ తీవ్రంగా ఖండించారు. అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శం అని , రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేత అబంటి రాంబాబు రాజకీయాన్ని కలుషితం చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారన్నారు. అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారు. అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. రాజకీయాలు వదిలి ఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడం అంబటికి ఉత్తమం అని తెలియజేశారు. వైసీపీ నాయకుల ఇలాంటి ప్రవర్తన చూసి రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్ల కు పరిమితం చేసిన ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి, ప్రవర్తన మార్చుకోలేదని. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని ధ్వజమెత్తారు.

# కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నమే

*అంబటి రాంబాబు దురహంకార దూషణలు ..*
*మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి ..*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శలు కావని వ్యక్తిగత దురహంకార దూషణలని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పేర్కొన్నారు. ముఖ్యంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలోని కల్తీ నెయ్యి వ్యవహారం పై కొట్లాదిమంది శ్రీవారి భక్తుల్లో ఉప్పొంగుతున్న ఆగ్రహం నుంచి తప్పించుకొనేందుకు కావాలనే వైసీపీ నాయకులు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారు. తిరుమల లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి లాంటి తీవ్రమైన, ఆధ్యాత్మిక, విశ్వాస అంశం పై సమాధానం చెప్పలేక, సుప్రీంకోర్టు నియమించిన సిట్ రిపోర్ట్ కల్తీ నెయ్యి వాడారని ధ్రువీకరించడంతో ప్రజల దృష్టిని మళ్ళించేందుకు బూతులు, వ్యక్తిగత దూషణలు, అసభ్య



పదజాలాన్ని ఆయుధంగా మార్చడం వైస్సార్సీపీ కుట్రలో భాగమే ఈ అంబటి రాంబాబు దురహంకార, దుర్మార్గ, అత్యంత నీచమైన ప్రవర్తన. బాబు మాటలతో కాదు పనితో సమాధానం ఇచ్చే నాయకుడన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన చేతులు బాబువన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని బూతులు తిట్టడం ద్వారా కల్తీ నెయ్యి మచ్చను కడగలేరు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చ గొట్టేలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో ముఖ్యమంత్రిని దూషించడం చట్టరీత్య క్షమించారాని నేరమన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలని కోరారు.

# ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత హేయం

*బిజెపి నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్..*

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
మాజీ మంత్రి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, నాలుగు సార్లుబాధ్యత యుతమైన ప్రతిపక్ష నాయకుడిగా తెలుగు రాష్ట్రాల్లో బాధ్యత పదవులు నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి అంబటి రాంబాబు ఉపయోగించిన భాష అత్యంత హేయమైందని



బిజెపి నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, కానీ బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం దారుణం అని అన్నారు. అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదు, అది వ్యక్తిగత దూషణ, అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నదన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరం. సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ నాయకులు మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుంది. అని అధికారంలో ఉన్నా లేకపోయినా, భాషలో హుందాతనం పాటించడం కనీస ధర్మం అన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు ముమ్మాటికీ ఖండించదగినవన్నారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటల వలన ఈరోజు గుంటూరులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడయన్నారు. ఇలాంటి పరుష పదజాలాన్ని ఏ పార్టీ నాయకుడైనా ఉపయోగించకూడదన్నారు. ప్రజలు రాజకీయ పార్టీల భవిష్యత్తుని నిర్ణయిస్తారన్నారు. అలాకానిపక్షంలో పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పినా వారికి బుద్ధి రాలేదన్నారు. ఇకనైనా ఉందాతనంగా వ్యవహరించాలని రాంబాబు లాంటి నాయకులందరికీ హితవు పలికారు..



మేళతాళాలతో శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తిని తీసుకువస్తున్న దృశ్యం.
ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు సన్మానం చేస్తున్న దృశ్యం

# వైభవంగా ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మారథోత్సవం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు మాఘ శుద్ధ పౌర్ణమి ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనిధి భట్టాచార్యులు స్వామివారి మూల విగ్రహానికి తెల్లవారుజాము నుండి అభిషేకం, అర్చనలతో పాటు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి బ్రహ్మరతాన్ని రంగురంగుల పుష్పాలతో అలంకరణ చేసి అనంతరం వేద పండితులు రథాంగహోమాన్ని నిర్వహించారు.



శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథాన్ని లాగుతున్న భక్తులు

అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని దేవాలయం నుండి మేళ తాళాలతో హరినామ స్మరణ చేస్తూ ఊరేగింపుగా తీసుకొనివచ్చి బ్రహ్మరథోత్సవంలోవుంచి బ్రహ్మహారథోత్సవాన్ని లాగారు. ఈ సందర్భంగా భక్తులు మొక్కుబడిగా అరటి పండ్లు, బురుగులు, బెల్లం రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులకు అన్నసంతర్పణ కార్యక్రమం, సార్వజనికులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించబడింది. పానక సేవాకర్తలచే నిర్వహించే బడినది. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముత్తైదువులకు పసుపు, కుంకుమ, పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు: వెంకటసుబ్బయ్య, కార్యదర్శి ఎస్.కె చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఏం. భరతరాజు, జాయింట్ సెక్రెటరీ ఎంకే. రాఘవేంద్ర, ట్రెజరర్ కే.పీ. బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహామూర్తి, బీ.సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ తదితరులతోపాటు అమరాపురం బంగారుపాలెం మద్దనకుంట, వీరాపురం, పులికుంట, భక్తాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మ రతోత్సవాన్ని తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మడకశిర సీ.ఐ. సుబ్రహ్మణ్యం, ఏ.ఎస్.ఐ. రమణ, సిబ్బంది తదితర పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తును నిర్వహించారు.



శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూలతో అలంకరణ



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం. ముత్తైదువులకు పసుపు కుంకుమ అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు

# కుక్కల దాడిలో 96 గొర్రెలు మృత్యువాత

**మదనపల్లె (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
అన్నమయ్య జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కుక్కల దాడిలో 96 గొర్రెలు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన ఆదివారం పిటిఎం మండలంలో వెలుగు చూసింది. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్ద తిప్ప సముద్రం మండలం, పిడుంవారిపల్లికి చెందిన తంబళ్లపల్లి ఆకులమ్మ, నాగరాజ దంపతులు గొర్రెలను మేపుకొని కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నారు.

ఈ క్రమంలో అర్ధ రాత్రి వేళ ఊర కుక్కలు తన గొర్రెల మందపై దాడి చేసి 110 గొర్రెలు ఉండగా అందులో 96 గొర్రెలను గొంతులు కొరికి చంపేయడంతో పెను విషాదం అలుముకుంది. 96 గొర్రెలు ఒక్కసారిగా మృత్యువాత పడడంతో గొర్రెలనే నమ్ముకుని జీవిస్తున్న ఆ రైతు కుటుంబం కుదేలైంది. కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలు సుమారు 2లక్షల నష్టం చోటు చేసుకుందని గ్రామస్తులు బాధితుడు ఆరోపిస్తున్నారు.

# ఐక్యతతోనే కమ్మ కులస్తుల సామాజిక అభివృద్ధి సాధ్యం

## పేద కమ్మ కుటుంబాల ఆదరణే లక్ష్యంగా ముందడుగు.. ముదిగుబ్బలో ఘనంగా మండల కమ్మ సంఘం సమావేశం..

**ముదిగుబ్బ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
కమ్మ కులస్తుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, కమ్మ సామాజిక వర్గంలో ఉన్న పేదలను ఆదుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా ప్రతి కమ్మ కులస్తుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మవరం కాకతీయ కమ్మ సేవా సంఘం నాయకులు పిలుపునిచ్చారు.
ఆదివారం ముదిగుబ్బ మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో మండల కమ్మ సంఘం ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశాన్ని ధర్మవరం కాకతీయ కమ్మ సేవా సంఘం నాయకులు మండలంలోని కమ్మ కులస్తులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కమ్మ సంఘం నాయకులు మాట్లాడుతూ... కమ్మ సోదరులందరూ రాజకీయాలు, వర్గ భేదాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. మండల స్థాయిలో కమ్మ సంఘాలను ఏర్పాటు చేసుకుని, కమ్మ సామాజిక వర్గాన్ని ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కమ్మ కులంలో ఎవరైనా పేదరికంలో ఉండి ఆర్థిక, విద్యా లేదా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే వారికి



కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

అండగా నిలవడమే సంఘాల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి హాజరైన ముదిగుబ్బ పాతఊరికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడు అన్నమనేని సత్యనారాయణ పరిస్థితి తెలుసుకున్న కమ్మ సంఘం నాయకుల పిలుపుమేరకు, సమావేశానికి వచ్చిన కమ్మ సోదరులు ఎవరికి తోచిన విధంగా విరాళాలు అందించి సుమారు రూ.90 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం సమకూర్చారు. పేదరికంలో ఉన్న కమ్మ సోదరుని పట్ల తమ సేవాభావాన్ని చాటుకోవడం విశేషంగా నిలిచింది.
మండలంలో తొలిసారిగా నిర్వహించిన మండల కమ్మ సంఘం సమావేశానికి వందల సంఖ్యలో కమ్మ కులస్తులు హాజరుకావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమంలో ముదిగుబ్బ వైసీపీ మండల ఉపాధ్యక్షులు వేలూరి చంద్రమోహన్ (మీసేవ చంద్ర) తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న అన్నమనేని సత్యనారాయణ పరిస్థితిని తెలుసుకుని రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం కమ్మ సంఘం నాయకులు పాలడుగు సురేష్, జాస్తి కృష్ణమోహన్, తమ్మినేని జయసింహ, దోనాదుల విజయ్ కుమార్, రాంపురం శీనతో పాటు ముదిగుబ్బ మండల కమ్మ సంఘం నాయకులు ప్రభాకర్, రమేష్ బాబు, తుమ్మల మనోహర్, మీసేవ చంద్రమోహన్, సోమల ప్రకాష్, నాయుడు, ముక్తాపురం సర్పంచ్ హరి, గనపర్తి లక్ష్మీనారాయణ, బ్రాహ్మణపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు

## సీఎంపై అంబటి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**టీడీపీ నేతలు..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** వైసీపీ నేత అంబటి రాంబాబు మతిభ్రమించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు నల్లమల విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం పెద్దకడబూరులోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై బాధ్యతారహితంగా మాట్లాడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో అనవసర గందరగోళం సృష్టించడమేనని విమర్శించారు. తిరుమల లడ్డు కల్తీ నెయ్యి కేసులో వైసీపీ నేతల తప్పిదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అంబటి రాంబాబు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతూ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. నిజాలను దాచిపెట్టేందుకు అసభ్య భాషను ఆశ్రయించడం వైసీపీ నేతల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలపై చట్టం తన పని తాను చేసుకుంటుందని, చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకొని బాధ్యతాయుతంగా మాట్లాడాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని టీడీపీ నేతలు హెచ్చరించారు. సీఎంను దూషించిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని కోరారు.





నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

**సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు**

# మాజీ మంత్రి అంబటి ఫ్లెక్సీ దగ్ధం

## రాంబాబును కఠినంగా శిక్షించాలి .. టీడీపీ నేతలు నరవ దంపతులు..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నరవ స్వగృహం నుంచి ప్రారంభమైన నిరసనలో నరవ దంపతులు నల్ల దుస్తులు ధరించి పాల్గొన్నారు. అంబటి రాంబాబు అహంకారం నశించాలని, సీఎం చంద్రబాబును దూషించిన అంబటిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణకు చేరుకున్నారు. అక్కడ జరిగిన నిరసనలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనే గౌరవాన్ని కూడా పాటించకుండా చంద్రబాబు నాయుడుపై దురుసుగా మాట్లాడటం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. వైసీపీ నేతల బూతు రాజకీయాల కారణంగానే 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గట్టి బుద్ధి చెప్పి పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేశారు. అయినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాకపోవడం దురదృష్టకరమన్నారు.
సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను అంబటి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అంబటి రాంబాబు ఫ్లెక్సీని దగ్ధం చేస్తున్న టీడీపీ శ్రేణులు

వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం కలలో కూడా సాధ్యం కాదని స్పష్టం చేశారు. అనంతరం నిరసనలో భాగంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫ్లెక్సీని దగ్ధం చేశారు. తరువాత అంబటి రాంబాబుపై స్తానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ బూత్ యూనిట్ ఇన్‌చార్జ్ తలారి అంజీ, మాజీ సర్పంచ్ నరసన్న, టీడీపీ నాయకులు దాసప్ప రెడ్డి, హజరత్ వలి, కుంటి ఈరన్న, హనుమంతు, బొగ్గుల నరసన్న, దేవసహాయం, ఆదాం, పెసలబండ రామన్న, హనుమన్న, చంద్రతో పాటు అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.






అంబటి వ్యాఖ్యలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు.
మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు



బీరువా పగులగొట్టి చోరీ చేసిన దొంగలు

## కోసిగిలో పట్టపగలే దొంగతనం

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** కోసిగిలోని సిద్ధప్ప పాళ్యం ఎస్సి కాలనిలో నివాసం ఉంటున్న బదినేహాలు ఉసేనమ్మ, ఆయ్యన్న దంపతుల ఇంట్లో ఆదివారం నాడు పట్టపగలే దొంగతనం జరిగిన సంఘటన చోటుచేసుకునింది. బదినేహాలు ఉసేనమ్మ, అయ్యన్న దంపతులు ఇంటికి తాళం వేసి కూలిపనులకు వెళ్ళివుండగా గుర్తు తెలియని దుండగులు తాళాలు పగల గొట్టి లోపలికి జొరబడి రెండు బీరువాలు పగల గొట్టి అందులోని రెండు తులాల బంగారు ఆభరణాలు, 35 తులాలు వెండి ఆభరణాలు, 5 వేలు డబ్బులు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. సాయంత్రం కూలి పనుల నుండి ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు తలుపులు తెరిచి ఉండగా అనుమానం వచ్చి లోపలికి వెళ్ళిచూడగా రెండు బీరువాలు తెరిచి ఉన్నాయని , దీంతో దొంగతనం జరిగిందని తెలుసుకొని పోలీసులకు పిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. కాగాపోలీసులు కూడా వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించి. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు.




ఒకటో వార్డులో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన అధికారులు

## ఒకటో వార్డులో డ్రైనేజీ సమస్య పరిష్కరించిన అధికారులు

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** పెద్దకడబూరు గ్రామంలోని ఒకటో వార్డులో కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న డ్రైనేజీ సమస్యకు ఆదివారం అధికారులు పరిష్కార చర్యలు చేపట్టారు. ఈవోఆర్డీ జయరాముడు, ఏఎస్ఐ శివరాములు, పంచాయతీ కార్యదర్శి సాయితేజ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ప్రధాన రహదారికి ఇరువైపులా జేసీబీ సహాయంతో డ్రైనేజీ కాలువలను తవ్వించారు. రహదారి ఇరువైపులా ఉన్న కాలువలను సమీపంలోని వంక వరకు విస్తరించి, ఒకటో వార్డులోని మురుగు నీరు నేరుగా వంకలో కలిసేలా సదుపాయాలు కల్పించారు. డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మహిళా భద్రత చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ శివరాములు

## మహిళా భద్రత చట్టాలపై అవగాహన

**ఏఎస్ఐ శివరాములు..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఆదివారం పెద్దకడబూరు గ్రామంలోని లక్ష్మీపేటలో మహిళా భద్రత చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివరాములు పాల్గొని మహిళలకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటేనే నేరాలకు అడ్డుకట్ట వేయగలమని పేర్కొన్నారు. అలాగే పెరుగుతున్న సైబర్ మోసాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మోసాలకు గురైన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మార్మోగిన పంచాక్షరి నామస్మరణ

***1,09,188 సార్లు 'ఓం నమో శివాయ' జపం***

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** పెద్దకడబూరు గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆదివారం భక్తిశ్రద్ధలతో పులకించిపోయింది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివదీక్ష బూనిన రాఘవేంద్ర ఆచారి స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 'ఓం నమో శివాయ' పంచాక్షరి మంత్రాన్ని 1,09,188 సార్లు రుద్రాక్ష మాలతిప్పి జపించారు. ఈ మహా మంత్ర జప కార్యక్రమాన్ని రాఘవేంద్ర ఆచారి స్వామి శివ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఏకాగ్రతతో మంత్రోచ్చారణలో పాల్గొనగా, పంచాక్షరి నామధ్వనితో ఆలయ ఆవరణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. మహా శివరాత్రి సందర్భంగా పలువురు భక్తులు శివదీక్ష స్వీకరించగా, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల కిక్కిరిసిన హాజరుతో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం శివనామ స్మరణతో శోభిల్లింది.



పంచాక్షరి మంత్రం జపిస్తున్న రాఘవేంద్ర ఆచారి స్వామి

# రమణీయం.. శ్రీ సిద్ధరూఢ స్వామి రథోత్సవం

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** కోసిగి రైల్వే గేటు సమీపంలో వెలసిన శ్రీ సిద్ధరూఢ స్వామి మఠం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు సాయంత్రం జాతర రమణీయంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తుల మధ్య రథోత్సవం జరిగింది. రథం ను మఠం దగ్గర నుండి రైల్వే గేటు వరకు లాగి తిరిగి యాదస్తానంలో ఉంచారు. రథం ముందు భక్తులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.
ఆరుడా జ్యోతి శాంతాశ్రమంలో వార్షికోత్సవం భాగంగా మూడు రోజులపాటు జరిగిన ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి, సిద్ధరూఢమఠం ఆధ్యాత్మిక శోభ నెలకొంది, అభినవ శివపుత్ర స్వాముల శిష్యులు అయినటువంటి బ్రహ్మలీల అరికెరి లక్ష్మీదేవి వీర రాజులు, గృహములో కుటుంబ సభ్యులు గురువులైనటువంటి మహానీయులు సద్గురు అభినవ సిద్దారుడ స్వామి వారికి పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. అపారమైన గురుభక్తి కలిగిన శిష్యుడైన శంకర్ బాబు స్వాతి దంపతులు అభినవ సిద్దారుడ స్వామి వారికి తులాభారం నాణేము ల తో చేశారు.
కర్ణాటక రాష్ట్రం హుబ్బల్లి బీజాపూర్ మఠాల పీఠాధిపతులు మాట్లాడుతూ ఆత్మ స్వరూపం, బ్రహ్మ ఆనందం మనిషిలోని జ్ఞానేంద్రియాలు ప్రతిదీ ఆశ కలిగిస్తుంది. సంబంధం లేని విషయాలు, బ్రహ్మం ఒక్కటే, మనల్ని మనం తెలుసు కోవడం, ఈ ప్రపంచ లో దేహమే దేవాలయం, నాశనం లేనిదే ఆత్మ, ప్రతి ఒక్కరూ నేను ఎవరిని అని ఆత్మను పరిశీలించుకోవాలి, మనిషిగా పుట్టిన తర్వాత దైవచింతన చాలా ముఖ్యమైనదన్నారు, విచ్చేసిన భక్తులకు ట్రస్ట్ కమిటీ ద్వారా అన్నదానం నిర్వహించారు. శాంతాశ్రమం ట్రస్ట్ కమిటీ సభ్యులు, కుమార్ దొర, పత్రాల నరసింహులు, పూజారి అయ్యన్న గౌడ్, మూర్తి గౌడ్, కిష్టప్ప, తిరుమల, వీరారెడ్డి, తిమ్మప్ప, వెంకటరెడ్డి, శంకర్, లక్ష్మి నారాయణ, మాధవ రెడ్డి, గోవిందు, పాల్గొన్నారు.



శ్రీ సిద్ధరూఢ స్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎల్లెల్సీ ద్వారా సూగూరు మేజర్‌కు సాగునీరు విడుదల .. డీసీ - 4 ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** ఎల్లెల్సీ పరిధిలోని సూగూరు మేజర్ కాలువకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ – 4 ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి ఆదివారం సాగునీరు విడుదల చేశారు. ఎల్లెల్సీ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి చేసి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీకి సాగునీరు విడుదల చేసి రైతులు రబీలో సాగు చేసిన పంటలను కాపాడుతున్నామని తెలిపారు. సూగూరు మేజర్ కాలువ పరిధిలో ఉన్న రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతుల సంక్షేమం సాధ్యమన్నారు. రైతాంగానికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సహాయం చేసి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు చంద్ర, ఇరిగేషన్ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీ – 4 ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి



ఎల్లెల్సీ ద్వారా సూగూరు మేజర్ కాలువకు సాగునీరు విడుదల చేస్తున్న డీసీ – 4 ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి

# అమ్మవారుశాలలో శ్రీ రమ సత్యనారాయణ స్వామి వ్రతం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 1 :** యాడికి వైశ్యవీధిలో ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిశాలలో ఆదివారం శ్రీ రమ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ప్రతి పౌర్ణమి లాగానే ఆర్గవైశ్య సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ రమ సత్యనారాయణ స్వామి వ్రతం ఇరవై ఒక్క దంపతుల చేతులమీదుగా ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి గుడి ప్రాంగణమంతా అరటిపట్టలతో మామిడి ఆకులతో అలంకరించి స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకము 5 రకాల కథలు మొదలైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది గోవింద నామాలతో ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకారం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.





శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవికి ప్రత్యేకలంకరణ.
వ్రతం చేస్తున్న భక్తులు





అమ్మవారి శాలలో శ్రీరామ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్న భక్తులు.

# నేడు దువ్వూరు మండలంలో యూరియా పంపిణీ

ఏఓ అమర్నాథ్ రెడ్డి

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
దువ్వూరు మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల పరిధిలో సోమవారం యూరియా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాగు పనుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఆయా గ్రామాలకు కేటాయించిన కేంద్రాల్లోనే ఎరువులను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.



ఇడమడక కేంద్రం: నారాయణపల్లె రైతులు,జిల్లెల్ల కేంద్రం: జిల్లెల్ల, పెద్దబకారపురం గ్రామాలు. చిన్నసింగనపల్లె కేంద్రం: చిన్నసింగనపల్లె, మదేరేపల్లె, గొల్లపల్లె రైతులు. చింతకుంట-1: చింతకుంట, సి. బయనపల్లి. చింతకుంట-2: మీర్జాఖంపల్లె, రామాపురం, ఎస్ టి పల్లి. అన్నపుశాస్త్రులపల్లె: బుక్కయపల్లె గ్రామం. దువ్వూరు-2: దువ్వూరు, ఎంకుపల్లె, ఎకోపల్లె, పుల్లారెడ్డిపేట, సంజీవరెడ్డిపల్లె రైతులు. ఎర్రబల్లి: ఎర్రబల్లి, మాచనపల్లె, గోపులాపురం, బల్లక్కివారిపల్లె. పెద్ద జొన్నవరం: పెద్ద జొన్నవరం రైతులు. నీలపురం: నీలపురం, దాసరిపల్లె గ్రామాల రైతులు, వినియోగించుకోవాలని తెలిపారు. యూరియా అవసరమైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలను వెంట తీసుకువచ్చి, నిర్ణీత కేంద్రాల్లో యూరియా పొందాలని ఏఓ సూచించారు.

# అంబటి రాంబాబుపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి ..**

**అట్లూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల విశ్వాసం పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ సంస్కృతిని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు.



రాజకీయాల్లో విమర్శలు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్మాణాత్మకంగా ఉండాలే గానీ, వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనలను ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గౌరవాన్ని దెబ్బతీసేలా ఎలాంటి వ్యాఖ్యలైనా చేసినా వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు.

# దేవుళ్లనూ మోసం చేసిన జగన్

**మండల టిడిపి సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి**

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలనే కాకుండా దేవుళ్ళ కూడా మాయ మాటలు చెప్పి మోసగించారని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి , మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నాడు వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తాను అమాయకుడినని పదేపదే చెబుతుంటారని, అయితే ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకే కాదు వెంకన్న స్వామికీ ఇలానే చెప్పారా అని ప్రశ్నించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అత్యంత పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా భక్తులను తీవ్రంగా కలచివేశాయని వారు తెలిపారు.





ఎప్పటికైనా నిజమే గెలవాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపట్టి నివేదిక సమర్పించిందని చెప్పారు. ఆ నివేదికలో ఐదేళ్లపాటు లడ్డూ ప్రసాదానికి ఉపయోగించిన నెయ్యి కల్తీ చేయబడిందని స్పష్టంగా తేల్చినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారం కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాకుండా కోట్లాది మంది భక్తుల మనోభావాలతో చెలగాటమాడిన ఘోరమైన తప్పిదమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బాధ్యులైనా వారు ఎంతటి వారైనా సరే,వారికి కఠిన శిక్ష తప్పదని, భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గాలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందనీ నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డిలు స్పష్టం చేశారు.

# అంబటి నీ నాలుక కోస్తారు జాగ్రత్త

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి..**

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
అధికారం, ఆదాయం పోయిందనీ వైసీపీ నాయకులకు ఆక్రోషం పెరిగి ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై సభ్య సమాజం సిగ్గుపడేలా బూతులు తిట్టిన వైసీపీ నాయకులు, మాజీ మంత్రి, సీనియర్ న్యాయవాది అంబటి రాంబాబును జగన్ వెంటనే వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలనీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కోరారు.

# దువ్వూరు చేరిన బండ్ల గణేష్ పాదయాత్ర

## పాదయాత్రకు ఘనస్వాగతం..

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టిన తిరుమల పాదయాత్ర కడప జిల్లాకు చేరుకుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల కావాలని కోరుకుంటూ, ఆయన విడుదలయ్యాక హైదరాబాద్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. ఆ మొక్కును తీర్చుకోవడంలో భాగంగానే ఆయన ఈ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ప్రస్తుతం కడప జిల్లా దువ్వూరు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు మరియు ప్రజలు బండ్ల గణేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, టపాసులు పేల్చి ఆయనకు సంఘీభావం తెలిపారు. యాత్ర పొడవునా ప్రజలు ఆయనను పలకరించేందుకు, సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గుడిపాడు గ్రామం వద్ద మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి డియర్ భాస్కర్ రెడ్డి, బోరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు



దువ్వూరుకి చేరుకున్న బండ్ల గణేష్ పాదయాత్ర



బండ్ల గణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం





ప్రచార రథం వద్ద పూజలు చేస్తున్న అర్చక స్వాములు . గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

# సంప్రదాయబద్ధంగా శ్రీశైల గిరిప్రదక్షిణ

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
శ్రీశైల మహా క్షేత్రంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించింది. సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహా మంగళ హారతి అనంతరం గిరిప్రదక్షిణ ప్రారంభమైంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంది.రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగిసింది.

శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించారు.





శ్రీశైల పురవీధుల్లో గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్న దృశ్యం

# కన్నులపండువగా శ్రీ రంగనాథ స్వామి ప్రభోత్సవం

## వేడుకగా శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం..


**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపార్యంపర అర్చకులు శ్రీ గరుడాద్రి శంకర స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో మాఘమాస పౌర్ణమి ఆదివారం తెల్లవారుజామున శ్రీ భూదేవి శ్రీదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరణ చేసిన ప్రభోత్సవం లో ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల దుకాణాలు వెలిసాయి. దీంతో భక్తులు బొమ్మలు, గాజులు కొనుగోలు చేసి సందడిగా నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎస్ఐ శివ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.





గ్రామంలో స్వామివారి ప్రభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం





ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక అలంకరణలోశ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి
శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించిన దృశ్యం.

# శ్రీశైలం అన్నప్రసాద పథకానికి విరాళం

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల అన్న ప్రసాద పథకానికి యం. నాగేంద్రబాబు విజయవాడ వారు ఈ రోజు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడువారికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం ఇచ్చి దాతను ప్రోత్సహించారు కార్యక్రమములో పర్యవేక్షకులు పి. దేవిక కూడా ఉన్నారు.



# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు వైసీపీ అహంకారానికి నిదర్శనం

**సీనియర్ టిడిపి నాయకులు బిజీ వేముల రామచంద్రారెడ్డి..**

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బద్వేల్ మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజీవేముల రామచంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో పదవుల గౌరవం, వ్యక్తుల మర్యాద కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసంతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన రాజకీయ పద్ధతి కాదని ఆయన అన్నారు. రాజకీయ విమర్శలు వేరే, వ్యక్తిగత దూషణలు వేరే అని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు తమ వైఫల్యాలను దాచిపెట్టేందుకు ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే వారి తీరును గమనించారని, సమయానుకూలంగా తీర్పు కూడా ఇస్తారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి గౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పొన్నవోలు

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంహెచ్ఓ ఉద్యోగిగా పనిచేస్తున్న మాజీ ఎన్జీవో అధ్యక్షులు, పొన్న వోలు సాంబశివరెడ్డి , సతీమణి సులోచన ఆయన కుటుంబ సమేతంగా బ్రహ్మంగారిని దర్శించుకున్నారు.బ్రహ్మంగారి మఠం నూతన మఠాధిపతులుగా ఎన్నికైన దివంగత మఠాధిపతులు పెద్ద కుమారుడు 12వ మఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. .అనంతరం గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలో ముక్కుబడులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సీనియర్ రిపోర్టర్ కుడమల చిన్నపరెడ్డి, గోపీనాథ్ రెడ్డి, రఘురాం వారి బంధుమిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.



పీఠాధిపతిని సన్మానిస్తున్న మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పొన్నవోలు సాంబశివరెడ్డి




వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పొన్నవోలు సాంబశివరెడ్డి

# అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి డిమాండ్**

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 1 :**
దార్శనికుడు, ప్రపంచ మేధావి, ఆంధ్రరాష్ట్ర పునఃనిర్మాణ ప్రదాత ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడును నోటికి వచ్చినట్లు, జుగుప్సాకర మాటలు మాట్లాడం ఏమిటని మీకు అలాంటి మాటలు మాట్లాడడం సిగ్గు అనిపించడం లేదా మంత్రి చేశారు, ఎమ్మెల్యే చేశారు, మీ సంస్కారం ఇదేనా? మీకూ కుటుంబం ఉంది ఆడవారుంటారూ, ఆడపిల్లలుంటారు, మీరు మాట్లాడే మాటలు తప్పనిపించడం లేదా? అని అంబటి రాంబాబును ఆదివారం బద్వేల్ ఎన్జీవో కాలనీలో మంచూరు నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి .మీ మాటలు వెంటనే వెనక్కి తీసుకొని చంద్రబాబు నాయుడు కి బేషరతుగా క్షమాపణలు కోరండి. సభ్యసమాజంలో ఇలాంటి మాటలు వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు ఏర్పడతాయి. ఇప్పుడిప్పుడే మీ వైసీపీ అరాచకత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం చేశారు. అవన్నీ మా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్, లోకేష్ చక్కదిద్దుతున్నారు. మీ అసందర్భ, అసహ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలతో సమాజాన్ని భ్రష్టు పట్టించకండి. చంద్రబాబు కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, 25 వ వార్డు ఇంచార్జ్ నాగిరెడ్డి జనార్ధన రెడ్డి, లక్ష్మీ విద్యారణ్య స్కూల్ అధినేత శంకర్ రెడ్డి, ప్రహల్లాద రెడ్డి, క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ జర్నలిస్ కుడమల చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

# గుంతకల్‌కు భారీగా తరలిన వైసిపి శ్రేణులు

గుత్తి తెలుగోడు ఫిబ్రవరి 1.
గుంతకల్లు నియోజకవర్గం కేంద్రంలో ఆదివారం జరగనున్న నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశానికి గుత్తి మండలం నుండి వైయస్సార్సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. రాష్ట్రంలో పార్టీ బలోపేత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న కార్యకర్తల సమీక్ష సమావేశానికి గుంతకల్లు నియోజకవర్గం పరిశీలకులుగా కడప జిల్లాకు చెందినమాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి హాజరవుతున్నడంతో గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బీ ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి గుత్తి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కప్పలకొండ మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకులు హుస్సేన్ పీరా గోవర్ధన్ రెడ్డి సివి రంగారెడ్డి వార్డు కౌన్సిలర్లు వరదరాజులు నజీర్ ఫరూక్ తో పాటు వందలాది మంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గుంతకల్ వెళ్లారు.



గుంతకల్లుకు తరలిన వైకాపా నేతలు, కార్యకర్తలు




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

# ప్రజాప్రతినిధుల పనితీరును విశ్లేషిస్తున్నా

**పార్టీని బలోపేతం చేసిన వారిని బలోపేతం చేస్తా..**
**చక్కటి పనితీరుతోనే పదవులు దక్కుతాయి..**
**కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో సీఎం చంద్రబాబు..**

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

ప్రజల కోసం... పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి ఎవ్వరి రికమెండేషన్లు అక్కర్లేదని... పదవులు వెతుక్కుంటూ వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డికి అలాగే పదవి దక్కిందని సీఎం వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా చివరి రోజైన ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో నేతల పనితీరు మీద కూలంకుషంగా సమీక్షించారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి 3 ఏళ్లు అయిన సందర్భంగా రూపొందించిన పాటను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గతంలోనూ.. ఇప్పుడు కుప్పంలో ప్రారంభించిన కార్యక్రమాలనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశాం. కార్యకర్తలు కష్టపడి, నిబద్ధతతో పని చేయడంతో షణ్ముఖ రెడ్డికి పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాను. నిన్నటి వరకు షణ్ముఖ రెడ్డి సామాన్య కార్యకర్త... నేడు పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు. తెలుగుదేశం పార్టీ జెండా భుజాన మోసి గెలిచే వరకు పని చేయడం టీడీపీ కార్యకర్తలకు అలవాటు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా... సంక్షోభాలు వచ్చినా టీడీపీ కాబట్టే నిలదొక్కుకోగలిగింది. చరిత్రలో ఎప్పుడూ రానంత మెజార్టీ కూటమికి, టీడీపీకి వచ్చింది. వైసీపీ ప్రతిపక్ష హోదా దరిదాపుల్లోకి కూడా రాలేకపోయింది. ప్రజలతో ఉంటే ఇలాంటి గెలుపు సాధ్యమవుతుంది. 2028 నాటికి నా రాజకీయ జీవితం 50 ఏళ్లకు చేరుతుంది. అభివృద్ధికి పునాదులు వేసింది.. వేసేది టీడీపీనే... విజన్-2020తో ఇది నిరూపితమైంది. ప్రజల భవిష్యత్ కోసమే... ప్రజల సంక్షేమం కోసమే నా ఆలోచనలు."అని సీం వెల్లడించారు.

***కమ్యూనికేషన్ గ్యాప్ రాకూడదనే టెక్నాలజీ వినియోగం..***

"పార్టీని బలోపేతం చేసిన వాళ్లను వెతుక్కుని వచ్చి దండ వేసి గౌరవిస్తాను. నిర్మొహమాటంగా మాట్లాడతా... వాస్తవాలు చెబుతా... తప్పులు సరి చేసుకోమని సూచిస్తా... అప్పటికీ మారకుంటే నమస్కారం పెడతాను. ఎమ్మెల్యేల పని తీరు ప్రతి వారం విశ్లేషిస్తూనే ఉన్నాను. కార్యకర్తలకు, నాకు కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా ఉండేందుకు పార్టీలో కూడా టెక్నాలజీని వినియోగిస్తున్నాం. ప్రజలకు సంక్షేమం చేస్తామని ఇంటింటికి వెళ్లి చెప్పాం... ఆ సంక్షేమాన్ని ఇప్పుడు అమలు చేస్తున్నాం. ఇప్పుడు కూడా ఇంటింటికి వెళ్లాలి. ప్రభుత్వం చేస్తున్న మంచిని చెప్పాలి. ప్రభుత్వం ఎంత ఇబ్బందికర పరిస్థితుల్లో పని చేస్తుందో ప్రజలకు వివరించాలి. కూటమిలోని పార్టీలతో కలిసి పని చేయాలి. ఒకే సీజన్లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తెచ్చాం. హంద్రీ-నీవా ద్వారా నీళ్లు రాకుంటే... కుప్పం నియోజకవర్గంలో ఇబ్బందులు వచ్చేవి. భారత దేశానికి అమరావతి లాంటి కొత్త నగరాలు అవసరమని ఆర్థిక సర్వేలో చెప్పారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తులకు రాయలసీమ మొదటి స్థానంలో ఉంది. సీమలో ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. అంతకు ముందు ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలో 150 చెరువులను నింపినందుకు సమావేశంలో సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో 100 శాతం స్ట్రైక్ రేట్ తో పని చేయాలని శ్రీకాంత్ అన్నారు. తాను చేసిన పనిని గుర్తించి తనకు పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన ధన్యావాదాలు తెలిపిన చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి. కుప్పంలో ఉంటే పేదరికం ఉండదనే రీతిలో సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని షణ్ముఖ రెడ్డి అన్నారు. ఫ్లెక్సీలు కట్టకున్నా... బ్యానర్లు వేయకున్నా పార్టీ కోసం పని చేసిన తన కష్టాన్ని పార్టీ అధినాయకత్వం గుర్తించిందంటూ షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కుప్పం స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కుప్పం నియోజకవర్గం టిడిపి నేతలు

## డ్రైవరు కొల్లూరి సమాచార శాఖకు వన్నె తెచ్చారు

**మచిలీపట్నం (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి సమాచార శాఖకు వన్నె తెచ్చారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్ స్వర్ణలత ఆయన సేవలను కొనియాడారు. కృష్ణా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయ డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు.

# జిల్లా అబాకస్ పోటీల్లో బాలవికాస్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయికి ఇద్దరు ఎంపిక**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో పెద్దకడబూరు గ్రామంలోని శ్రీ బాలవికాస్ యుపీ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలకు బాలవికాస్ స్కూల్ నుంచి దాదాపు 20 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక ఎంపికయ్యారు. ఆదివారం ఆదోని పట్టణంలోని అమరావతి స్కూల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో శ్రీ బాలవికాస్ యుపీ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. 4వ తరగతికి చెందిన గుమ్మల నవదీప్, 2వ తరగతికి చెందిన గుమ్మల ప్రజ్వల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 22వ తేదీన కడపలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఆర్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మా స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు

# రైతులు, మహిళలు, యువతలో ఆర్థిక సాధికారితను పెంచేలా బడ్జెట్ కేటాయింపులు

**హైస్పీడ్ రైల్ , రేర్ ఎర్త్ కారిడార్లతో ఏపీకి మరింత లబ్ధి..**
**ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి అభినందనలు..**
**కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..**

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్ ను నిర్దేశించేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై సీఎం మీడియా సమావేశంలో స్పందించారు. కేంద్ర బడ్జెట్ ను స్వాగతిస్తున్నట్టు ఆయన తెలిపారు. అభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్ ను తీర్చిదిద్దినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది. 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుంది. బ్యాలెన్సుడు బడ్జెట్ ఇది. ఏఐ సహా ఆధునిక సాంకేతికత, తదుపరి స్థాయి సంస్కరణలకు బడ్జెట్ ఊతమిస్తుంది. పునరుద్పాదక విద్యుత్ తో పాటు వన్ గ్రిడ్ వన్ నేషన్ దిశగా సహకారం అందిస్తుంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగం ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్ల ద్వారా అనుసంధానం అవుతాయి. బెంగుళూరు- చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలకు కనెక్టివిటి వస్తుంది. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయి. హైదరాబాద్, అమరావతి, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు అన్ని అనుసంధానం అవుతాయి. డెడికేటెడ్ రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లో ఏపీ కూడా ఉంది. అత్యంత విలువైన ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉంది. ఐఎస్ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్ కు రూ.40 వేల కోట్లు పెట్టారు. టెక్స్ టైల్ రంగం కూడా వృద్ధి చెందేలా బడ్జెట్ ఉంది. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. అరకు రీజియన్ అభివృద్ధి అంశాన్ని కేంద్ర బడ్జెట్లో పెట్టారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయించారు. ఫ్లెమింగోలు అరుదైన పక్షులు కూడా ఆ ప్రాంతానికి ఆలవాలంగా ఉంటాయి. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు అభివృద్ధికి కార్యాచరణ ప్రకటించారు. ఇవన్నీ ఏపీ అభివృద్ధికి మేలు చేసే అంశాలే." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

***లాజిస్టిక్స్ రంగంపై కేంద్రం తొలిసారి ప్రస్తావన..***

డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. భారత్ డేటా సెంటర్ల హబ్ గా తయారవుతుంది. విశాఖకు గూగుల్ సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగానికి ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 2047 వరకూ టాక్స్ హాలిడే వల్ల డేటా సెంటర్లు పెద్ద ఎత్తున దేశంలోకి విస్తరిస్తాయి. బిల్ గేట్స్ కూడా త్వరలో అమరావతిలో పర్యటించబోతున్నారు. ఏఐ, క్వాంటం, డేటా సెంటర్స్ లాంటి నెక్స్ జెన్ టెక్నాలజీస్ కు ఏపీ కేరాఫ్ అడ్రస్ గా ఉంటుంది. లాజిస్టిక్స్ రంగంపై ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బడ్జెట్టులో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్ వల్ల లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన వృద్ధి నమోదు అవుతుంది. అంతర్గత జల రవాణా కోసం బడ్జెట్లో నిధులు పెట్టారు. వెయ్యి కిలోమీటర్ల పొడవైన మన తీర ప్రాంతం అంతా గణనీయమైన వృద్ధి చెందుతుంది. లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఇప్పటికే ఏర్పాటు చేశాం. పట్టణాల అభివృద్ధి, గ్రోత్ సెంటర్లకు నిధులు కేటాయించారు. విశాఖ ఆర్థిక రీజియన్, తిరుపతి గ్రోత్ రీజియన్, అమరావతి రీజియన్లు వేగంగా వృద్ధి చెందే అవకాశం ఉంది. కంటైనర్స్ ద్వారా లాజిస్టిక్స్ మరింత వేగవంతం అవుతాయి. రీజినల్ మెడికల్ హబ్స్ , ఆయుష్ హబ్స్ ఏర్పాటుకు కూడా బడ్జెట్లో నిధులు ఇచ్చారు. వీటన్నిటినీ ఇంటిగ్రేట్ చేసుకుని ఏపీ వృద్ధి చెందే అవకాశం ఉంది. సంజీవని ప్రాజెక్టు ఈ ఏడాదిలో ఓ గేమ్ చేంజర్ గా మారుతుంది. అని సీఎం అన్నారు.

***స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మరింత ఊతం..***

వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 75 శాతం ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ ఇచ్చేలా కేంద్రం నిర్ణయించింది... రాష్ట్రం తరపున 20 శాతం ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు వెళ్లేలా మరిన్ని సంస్కరణలు రావాలి. ఇప్పటికే జీఎస్టీ సంస్కరణలు, కార్మిక సంస్కరణలు వచ్చాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్సు ద్వారా ఈజ్ ఆఫ్ లివింగ్ సాధ్యం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పాలసీలకు వెసులుబాటు కల్పించేలా బడ్జెట్ ఉంది. పూర్వోదయ ద్వారా నిధులు ఇస్తామని బడ్జెట్లో పెట్టారు. రాయలసీమను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా మేం ప్రయత్నాలు చేస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ ఉద్యాన క్లస్టర్ గా రాయలసీమ జిల్లాలు మారబోతున్నాయి. డీపీ వరల్డ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడికి వస్తున్నాయి. పూర్వోదయ ద్వారా నిధులు ఇస్తామని బడ్జెట్లో పెట్టారు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

***తిరుమలపై రాజకీయం చేస్తున్నారు..***

"2019-24 మధ్య జరిగిన వారసత్వంగా వచ్చిన సమస్యలు ఉన్నాయి... వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాం. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో నివేదిక వచ్చింది. తిరుమల పవిత్రతను కాపాడ్డానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎన్డీడీబీ నివేదిక వచ్చింది... కల్తీ నెయ్యి అని ఆ నివేదిక చెప్పింది. దీనిపై సిట్ వేసి నివేదిక ఇస్తే మళ్లీ నాపై ఆరోపణలు చేసే స్థాయికి వచ్చారు. మహా ద్వారం ద్వారా వెళ్లే అవకాశం ఉన్నా... సామాన్య భక్తుడిగానే స్వామి దర్శనానికి వెళ్తున్నాను. అపచారం చేసి, మహాపాపం చేసి దానిని కప్పి పుచ్చుకోవడానికి నాపైనే తిరిగి దాడి చేస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని కూడా రాజకీయం చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# చంద్రబాబుపై అంబటి అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**మండల టిడిపి నాయకులు..**

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అగలి పట్టణంలో జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు అంబటి బొమ్మను తయారుచేసి ర్యాలీ చేపట్టి చెప్పు పరకలతో కొట్టి నిప్పు పెట్టి నిరసన జ్వాలలు రగిలించి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, ప్రపంచ స్థాయి నేతలలో చంద్రబాబు ఒక ఆదర్శం అని రాష్ట్రంలో మళ్ళీ బూతుల పురాణాన్ని తెరపైకి తెస్తున్న వైసీపీ నేత అబంటి రాంబాబు రాజకీయాన్ని కలుషితం చేస్తూ మాట్లాడటం దారుణమని అన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారని అన్నారు. అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారన్నారు. అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. రాజకీయాలు వదిలి ఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడం అంబటికి ఉత్తమం అని విమర్శించారు. వైసీపీ నాయకుల యొక్క ప్రవర్తన చూసి న్యాయస్థానం కూడా చీవాట్లు పెట్టిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా వైసీపీ నాయకులు బుద్ధి, ప్రవర్తన మార్చుకోలేదని. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగవడం ఖాయం అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కూడా వీధి పైకి ఆందోళనలు తెలియజేస్తూ అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చిత్రపటాన్ని చెప్పుతో పరకత కొట్టి తగలబెట్టారు.



అంబటి చిత్రపటాన్ని చెప్పుతో కొడుతున్న మహిళ



నిరసన తెలుపుతున్న మండల నాయకులు

# అంబటీ నోరు అదుపులో పెట్టుకో.. జోగీ యాగీ చేయొద్దు..!

**కూటమి కార్యకర్తల తిరుగుబాటుతో రాష్ట్రంలో తిరుగలేరు..**
**విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు**
**యువతకు ఆదర్శం నారా లోకేష్**
**ఉనికి కోసం యాగీ చేస్తే రాష్ట్రంలో తిరగనివ్వం..**
**మంత్రి మండిపల్లి ఘాటు హెచ్చరికలు..**

**మదనపల్లె (తెలుగోడు), ఫిబ్రవరి 1:**

గత అయిదేళ్ళ జగన్ పాలనకు ఓటు ద్వారా అంతం పలికిన జగన్‌కు ఇంకా అధికార వ్యామోహం పోలేదు. క్రమశిక్షణ కలిగిన నాయకత్వం ఉన్నప్పుడు కార్యకర్తలు నాయకులలో కూడా క్రమశిక్షణ కలిగిన నాయకత్వం ఏర్పడుతుందని.. అది తెలుగుదేశం పార్టీ అధినేత సీఎం చంద్రబాబుకే సాధ్యం అవుతుందని రాష్ట్ర రవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూపై కల్తీ జరిగిందని సిట్ బృందం నిగ్గు తేల్చింది. దీనిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటీ నోటికి వచ్చినట్లు మాట్లాడటం అవివేకం. అంబటీ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తూ.. అలాగే నకలీ లిక్కర్ స్కామ్‌లో కీలకంగా వ్యవహరించి జైలుకు వెళ్లొచ్చిన మాజీ మంత్రి జోగీ రమేష్ నానా యాగీలు చేస్తూ.. నారాలోకేష్ ఆరోపణలు చేయడం, కూటమి కార్యకర్తల తిరుగుబాటుతో రాష్ట్రంలో తిరుగలేరని హెచ్చరించారు. విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు, యువతకు ఆదర్శం నారా లోకేష్‌లపై.. వైసీపీ ఉనికి కోసం యాగీలు చేస్తే.. రాష్ట్రంలో తిరగనివ్వమని మరోసారి మంత్రి మండిపల్లి ఘాటు హెచ్చరికలు చేశారు. ఆదివారం మదనపల్లెలో పర్యటించిన మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ఒక మాజీ ఎమ్మెల్యే అంబటి, నకలీ లిక్కర్ స్కామ్‌పై జైలుకెళ్ళిన జోగి రమేష్‌లకు మాట్లాడే అర్హత ఉందా.. ప్రశ్నించారు. ప్రతిపక్షం హోదా లేని వైసీపీ నాయకులు అవాకులు చవాకులు చేస్తే కూటమి తిరుగుబాటు చేయడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కోటి 20లక్షల సభ్యులు కలిగిన టీడీపీ కార్యకర్తల వెంట్రుక కూడా పీకలేని బలం వైసీపీకి లేదన్నారు. నోటికి వచ్చినట్లు వాగితే.. రాష్ట్రంలో తిరగనివ్వం.. తరమి తరమికొడతామని, నోర్లు అదుపులో పెట్టుకోవాలని.. వైసీపీకి ఘాటు హెచ్చరికలు చేశారు. గత అయిదు సంవత్సరాల వైసీపీ చేసిన దౌర్భాగ్య పాలనకు 2024 ప్రజాక్షేత్రంలో వైసీపీకి 11 సీట్లు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని వైసీపీ అసెంబ్లీకి రాకుండా రాజకీయ హైడ్రామాలు చేస్తూ వైసీపీ ఉనికి కాపాడుకోవడానికి అర్హత లేని నాయకులు సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యలు చేయడం దారుణం అంటూ రాష్ట్ర రవాణా సాంస్కృతిక శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి వైసీపీ నాయకులకు ఘాటుగా హెచ్చరికలు చేశారు. అన్నమయ్య మదనపల్లె జిల్లా ఏర్పడి తొలిసారిగా జిల్లా కేంద్రం మదనపల్లెలో పర్యటించారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో తెలుగుయువత భారీ స్కూటర్ ర్యాలీతో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ సమన్వకర్త సీడ్స్ మల్లికార్జున నాయుడు, పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిలు ఘన స్వాగతం పలికారు. మదనపల్లె పట్టణం రెడ్డీస్‌కాలనీలో తంబళ్లపల్లె టీడీపీ సమన్వయకర్త మల్లికార్జున నాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ప్రాంతీయ రాజకీయ పార్టీ అధ్యక్షుడు తన కార్యకర్తలలో క్రమశిక్షణ నింపి, వారిలో ఆత్మస్థైర్యం కల్పించాలి. కార్యకర్తలు కూడా క్రమశిక్షణతో ఉంటారు.. అది టీడీపీకే సాధ్యం అన్నారు. వైసీపీలో నాయకులు మంత్రులు తప్పులు చేస్తున్నప్పుడు... అధినేత హోదాలో అప్పుడే మందలించి ఉంటే ఈ పరిస్థితులు వచ్చేవా అని జగన్మోన్‌రెడ్డిని మంత్రి ప్రశ్నించారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీకి విజనరీ నాయకత్వం కలిగిన సీఎం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. గత ఐదేళ్ళ పాలనలో చేసిన తప్పులకు నేడు 11 సీట్లకే వైసీపీ పరిమితం అయిందన్నారు. ప్రతిపక్ష హోదా కూడా దగ్గక పోగా.. బెంగళూరులో దాక్కొనే పరిస్థితి వచ్చిందన్నారు. అత్యంతంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి పరిశ్రమల స్థాపన జరుగుతుంటే.. ప్రపంచమే ఏపీ వైపు చూస్తోందన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి చంచాలు మా సీఎం చంద్రబాబు గురించి మాట్లాడటం ఎంతవరకు సబబు అన్నారు. ఏదైన ఉంటే, ప్రజలలోకి రండి.. ప్రజాపక్షాన పనిచేయాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, 11మంది ఎమ్మెల్యేలు కలిగిన వైసీపీ చట్టసభలకు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను వచ్చి అభివృద్ధిపై అనుమానాలు ఉంటే అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించాలని హితవు పలికారు. అసెంబ్లీకి, పార్లమెంట్, రాజ్యసభ సమావేశాలను రాకుండా వైసీపీ ప్రజాప్రతినిధులు రాజకీయ హైడ్రామా చేయడం వారి దౌర్భాగ్యస్థితికి నిదర్శనం అన్నారు. పీపీపీ పథకం ద్వారా మెడికల్ కళాశాలలను అడ్డుకుంటూ కోటి సంతకాల పేరుతో దొంగ సంతకాల నాటకాలు చేస్తున్నారని అన్నారు. వాటితో రాష్ట్రపతి, గవర్నర్‌లను కలిసే పరిస్థితి మాజీ సీఎం జగన్‌కు లేదన్నారు. గణతంత్ర దినోత్సవంలో జెండా ఎగురవేసే కార్యక్రమానికి రాని పరిస్థితిలో జగన్ అండ్ కో ఉందన్నారు. దావోస్ నుంచీ వచ్చిన రెండు గంటలలోనే సెక్రటేరియట్‌కు చేరుకున్న చంద్రబాబు ప్రజాసమస్యలపై చర్చిస్తూ.. ముందుకు వెళ్తున్న విజనరీ కలిగిన నాయకుడు చంద్రబాబు అని, గజదొంగల నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీపడి ప్రజాక్షేత్రంలో విజయం సాధించుకోవాలని మాజీ సీఎం జగన్, వైసీపీ నాయకులకు రాష్ట్ర మంత్రి మండిపల్లి సవాల్ విసిరారు. ఎవరైనా ఎక్కడైనా నోటికి వచ్చినట్లు సీఎం చంద్రబాబుపై అవాకులు చవాకులు చేస్తే కూటమి కార్యకర్తల నుంచీ తిరుగుబాటు తప్పదని మరోసారి వైసీపీ నాయకులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాముడు హెచ్చరికలు చేశారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన ప్రాంతం అన్నమయ్య జిల్లా అభివృద్ధికి అందరినీ కలుపుకొని అన్ని విధాల కృషి చేస్తా అన్నారు. భారతదేశానికి దిక్సూచిగా నిలచిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 20నెలల కూటమి పాలనలో 75శాతం ఇచ్చిన హామీ పూర్తి చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ.. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలు ఎదురు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంత ముఖ్యమంత్రులు ఎంతోమంది పనిచేసినా అభివృద్ధి శూన్యం అయిందన్నారు. రూ.2100కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా, పైలెట్‌గా తంబళ్లపల్లె, మదనపల్లె, రాయచోటి, పీలేరు నియోజకవర్గాలలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇస్తున్నామని వివరించారు. ప్రతి ఎకరానికి సాగునీరు, గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు శాశ్వతంగా నీటి పరిష్కారం చేయడానికి నాటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తలపెట్టిన హంద్రీనీవా 15 సంవత్సరాలుగా నీరులేక బోసి పోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన 20నెలల కాలంలో కృష్ణాజలాలను తీసుకు వచ్చి కుప్పం ప్రాంతంలో భూములు తడిపిన ఘనత సీఎం చంద్రబాబుదే అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి

***నెలరోజులలో తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రకటిస్తా..***

గత ఎన్నికలలో ఓడిపోయి ఇన్‌చార్జ్‌గా కొనసాగిన దాసరపల్లి జయచంద్రారెడ్డిని కొంతకాలంలోనే నకలీమద్యం కుంభకోణంలో టీడీపీ అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గత ఆరుమాసాలుగా తంబళ్లపల్లె టీడీపీకి పెద్దదిక్కు లేకపోవడంతో ఇన్‌చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పర్యవేక్షణలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఇటీవల టీడీపీ సంస్థాగత ఎన్నికలు కూడా పూర్తి చేయక పోవడంతో గ్రామ, మండల స్థాయి నాయకత్వం కూడా కరువైంది. ఆదివారం జిల్లామంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి పాత్రికేయుల ప్రశ్నకు స్పందించారు. నెలరోజుల లోపు నియోజకవర్గానికి సమర్థవంతమైన కార్యకర్తలకు నాయకులకు ఆమోదయోగ్యమైన నాయకుడికి ఇన్‌చార్జ్ పదవి ఇస్తామని పేర్కొన్నారు.



# గ్లోబల్ గుర్తింపు

తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ పటంపై నిలబెట్టిన స్టార్ దర్శకుడు రాజమౌళి, తన ప్రతి సినిమా ద్వారా కేవలం వినోదమే కాకుండా, అద్భుతమైన విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు అందిస్తున్నారు. వారణాసి సినిమాలో కూడా ఈ ట్రెండ్ కొనసాగుతోంది. సినిమాను తెరకెక్కించడం ఒక ఎత్తుగా ఉంటే, దానిని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడం మరో ఎత్తు. ఈ విషయంలో జక్కన్నను మించినవారు లేరని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో స్టార్ దర్శకులు ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీని ఫాలో అవుతున్నారు. మహేష్ బాబుతో పనిచేస్తున్న వారణాసి చిత్రంలో కూడా రాజమౌళి తన మార్క్ మేజిక్ చూపిస్తున్నారు. సాధారణంగా ఆయన సినిమాలు ఏళ్ల తరబడి షూటింగ్ జరుగుతూనే ఉంటాయి. కానీ ఈసారి, సెట్స్‌పైకి వజవఅ ఎవటశీతీవ వెళ్లకముందే, ఆరు నెలల పైగా ప్రీ-ప్రొడక్షన్ పని పూర్తి చేసి అందరికీ షాక్ ఇచ్చారు. ఒక్క చిన్న గ్లింప్స్‌తో సినిమా స్పాన్ ఎంతమందిని ఆశ్చర్యంలో ముంచేస్తుందో చూపించారు.భారీ విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా పూర్తయ్యేందుకు మూడు--నాలుగ్గేళ్లు పడుతుందని అంతా ఊహించగా, రాజమౌళి సైలెంట్‌గా సోషల్ మీడియా వేదికగా రిలీజ్ డేట్‌ను ప్రకటించి ఆశ్చర్యం సృష్టించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7, ఉగాది పండుగ రోజు థియేటర్లలో విడుదనం కానుంది. పండుగ సెలవులు, సమ్మర్ సీజన్ కలిసినందున లాంగ్ రన్ ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నారు.సుమారు 1300 కోట్ల బడ్జెట్‌లో, పూర్తిగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో మహేష్ బాబు రాముడిగా నటించారని జక్కన్న ఓపెన్‌గా ప్రకటించారు. "నభూతో నభవిష్యతి" రీతిలో రూపొందిన సీక్వెన్స్‌లు థియేటర్లలో ప్రేక్షకులను ఉర్రూతలుపులు చేకూర్చబోతున్నాయి. వారణాసి రెండు భాగాలుగా తెరకెక్కుతోందని సమాచారం. రీసెంట్ పోస్టర్‌లో "గ్లోబ్ ట్రోటర్" కనిపించడంతో, మొదటి భాగం ప్రపంచం చుట్టూ తిరిగే అడ్వెంచర్‌గా ఉంటుందని భావిస్తున్నారు. రెండో భాగం "టైమ్ ట్రోటర్" టైమ్ ట్రావెల్ నేపథ్యంతో ఉండే అవకాశముందని గుసగుసలు వినిపిస్తున్నాయి.రాజమౌళి ఆలోచనలు, ఆయన విజన్ సాధారణమైనవి కావు. మహేష్ బాబును సరికొత్తగా చూపిస్తూ, ఇండియన్ సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు. వారణాసి ప్రయాణం ఇంకెన్ని రికార్డులను తిరగరాస్తుందో వేచి చూడాల్సి ఉంది.



# తెలుగు సినిమా రంగంలో కొత్త రికార్డులు



కొత్త సంవత్సరంలో తొలి మాసం జనవరి తెలుగు సినిమా రంగంలో ఉత్సాహాన్ని నింపింది. సంక్రాంతి ఉత్సవాలకు ప్రత్యేకంగా విడుదలైన చిత్రాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ నెల మొత్తం 27 సినిమాలు థియేటర్లలో విడుదలయ్యాయి. జనవరి 1, 2 తారీఖులలో తొమ్మిది స్ట్రయిట్ తెలుగు సినిమాలు, మూడు డబ్బింగ్ చిత్రాలు విడుదల అయ్యి, మొత్తం 12 సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అలాగే 'నువ్వు నాకు నచ్చావ్' రీ-రిలీజ్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.'సైక్ సిద్ధార్థ', 'వనవీర', 'సఃకుటుంబానాం' వంటి చిత్రాలు రిలీజ్ ముందు ఆసక్తి రేకెత్తించగా, బాక్సాఫీస్ పై ప్రత్యేక ప్రభావం చూపలేదు. అయితే మదం, ఓ అందాల రాక్షసి, గులాబి, నీలకంఠ, ఘంటసాల ది గ్రేట్, వినరా ఓ వేమతో పాటు కన్నడ అనువాద చిత్రాలు '45, గత వైభవం, మార్క్' కూడా విడుదలయ్యాయి.సంక్రాంతి సీజన్‌లో ఐదు స్ట్రయిట్ తెలుగు సినిమాలు విడుదలై, ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. 9వ తేదీ ప్రభాస్ పాన్ ఇండియా మూవీ 'ది రాజాసాబ్', 12వతేది చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14వ తేదీ నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు', ఫస్ట్ షోకు శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి.టాక్ ఆధారంగా కాకపోయినా 'ది రాజాసాబ్' మంచి కలెక్షన్స్ సాధించింది, కానీ బడ్జెట్ పట్ల బ్రేకీవెన్ సాధించలేదు. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా ఫ్యామిలీ మరియు యూత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని, దాదాపు నాలుగువందల కోట్ల గ్రాస్ సాధించి ఆల్ టైమ్ రీజనల్ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబడలేదు. నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' ఊహకంటే మంచి ఓపెనింగ్స్‌తో వంద కోట్ల గ్రాస్ సాధించింది. శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' ఊహించని విజయాన్ని అందించి, సంక్రాంతి హిట్ సొంతం చేసుకున్నాడు.కోల్లివుడ్ వర్గంలో, విజయ్ 'జననాయగన్' సెన్సార్ సమస్యల కారణంగా రిలీజ్ కాలేదు. శివ కార్తికేయన్ 'పరాశక్తి' ఫ్లాప్ టాక్ వచ్చింది. కార్తి 'వా వాతియార్' కూడా ఫ్లాప్‌గా నిలిచింది.సంక్రాంతి తర్వాత వారాంతంలో ఏ సినిమా విడుదల కాలేదు. జనవరి చివరి వీకెండ్‌లో రెండు అనువాద చిత్రాలు మరియు ఎనిమిది స్ట్రయిట్ సినిమాలు వచ్చాయి. మలయాళ చిత్రం 'చతా పచా' ప్రభావం చూపలేదు. 'జయ జయ జయ జయహే' తెలుగులో 'ఓం శాంతి శాంతి శాంతిః'గా రీమేక్ అయినా విజయం అందుకోలేకపోయింది. అదే వారం 'జమానా, ధృతరాష్ట్రుడు, ప్రేమకడలి, త్రిముఖ, వన్ బై ఫోర్, జగన్నాథ్, దేవగుడి' సినిమాలన్నీ విఫలమయ్యాయి.అందువలన, ఈ జనవరి నెలలో 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా అగ్రస్థానంలో నిలిచింది. సంక్రాంతి సీజన్ తెలుగు సినిమా రంగానికి కొత్త వెలుగులు నింపింది.

# మే లో పెద్ది వర్సెస్ లెనిన్

టాలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిన రామ్ చరణ్ -- బుచ్చిబాబు సానా కాంబో చిత్రం 'పెద్ది'. ఉత్తరాంధ్రా గ్రామీణ నేపథ్యంతో, క్రీడల స్ఫూర్తితో నిండిన ఈ స్పోర్ట్స్ డ్రామా, ఒక సాధారణ యువకుడు తన గమ్యాన్ని ఎలా చేరుకుంటాడో చూపిస్తుంది. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మలు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ప్రారంభంలో మార్చి 27వ తేదీన విడుదల చేయాలని భావించినప్పటికీ, షూటింగ్ ఇంకా పూర్తి కాకపోవడంతో, మేకర్స్ మేఇ 1వ తేదీకి చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు.అలాగే, అక్కినేని అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' కూడా మే 1వ తేదీకి ఫిక్స్ కావడంతో రెండు సినిమాల మధ్య భారీ పోటీ ఏర్పడింది. చరణ్ -- అఖిల్ మధ్య మంచి స్నేహం ఉన్న నేపథ్యంలో, విడుదల తేదీలను చర్చించి తుది నిర్ణయం తీసుకోనుండగా, ఒకవేళ 'పెద్ది' అదే రోజుకు ఫిక్స్ అయితే, అఖిల్ తన సినిమా మరొక తేదీకి మార్పు చేసుకునే అవకాశముంది.టాలీవుడ్ ఫ్యాన్స్ కోసం మే 1వ వారం అత్యంత వేడెక్కే వారం కావడం ఖాయం!





Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.